ప్రజాశక్తి

శుక్రవారం 7 జూన్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ఈవీఎంల భద్రతపరిచిన గోడౌన్ వద్ద కలెక్టర్ దినేష్‌కుమార్

గోడౌన్‌లో ఈవీఎంలు భద్రపరిచాం..

కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో సంబంధిత ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఒంగోలు మామిడిపాలెంలోని ఈవిఎం గోడౌన్‌లో భద్రపరచినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. జిల్లాలో ఎన్నికల లెక్కింపు ప్రక్రియ పూర్తి కావడంతో సంబంధిత ఈవిఎంలు, పోస్టల్ బ్యాలెట్లను ఒంగోలు మామిడిపాలెంలో గల గోదాములకు తరలించారు. గురువారం ఉదయం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దినేష్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ వేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో జిల్లాలోని 8 నియోజకవర్గాలకు సంబంధించి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు వినియోగించిన ఈవిఎం మిషన్లను వేర్వేరుగా ఒంగోలు మామిడిపాలెం లోని ఈవిఎం గోడౌన్‌లో పటిష్టమైన భద్రత మధ్య భద్రపరచామన్నారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్‌ను కూడా జిల్లా ట్రెజరీ స్ట్రాంగ్ రూమ్‌కు తరలించి.. భద్రపరిచామని వివరించారు.

హత్యకు గురైన బాలిక

అర్ధవీడులో బాలిక హత్య

▲ 3లో

మంత్రివర్గంలో 'గొట్టిపాటి'.?

- ఉమ్మడి ప్రకాశంలో ఆయనకే మొదటిస్థానం.!
- ఎస్సీ కోటాలో కొండపి ఎమ్మెల్యే వీరాంజనేయస్వామి
- బీసీ వర్గాల ప్రాధాన్యతల్లో రేపల్లె ఎమ్మెల్యే అనగాని

గొట్టిపాటి రవికుమార్

డిబిఎన్.స్వామి

అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు సాగుతున్నాయి. సిఎం చంద్ర బాబునాయుడు ప్రమాణం రోజునే మంత్రి వర్గం కూడా ఉంటుంది. ఇప్పుడు జిల్లాల్లో ఎవరికి మంత్రి పదవి వస్తుందనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. ఆశావహులు పెరిగిపోతున్నారు. వరుస విజయాలతో హాట్రిక్‌లు కొట్టిన ఎమ్మెల్యేలు.. సామాజిక కోటాల్లో అవకాశం వస్తుందని ఆశపడుతున్న ఎమ్మెల్యేలు ఇప్పుడు రాజకీయవర్గాల్లో చర్చలోకి వచ్చారు. అధినేత చంద్రబాబు ఎవరికి అవకాశం కల్పిస్తారనేదీ తేలాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాలో సీనియారిటీ, పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న ఎమ్మెల్యేలకు ప్రాధాన్యత ఇవ్వక తప్పదు. ఈ కోణంలో ఉమ్మడి జిల్లాలో చూస్తే వరుసగా ఐదు సార్లు గెలిచిన అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మొదటి ప్రాధాన్యతలో నిలిచారు.

గతంలో మార్టూరు నుంచి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన గొట్టిపాటి తర్వాత అద్దంకి నుంచి ఇది నాలుగో విజయం నమోదు చేసుకున్నారు. గతంలో కాంగ్రెసు, వైసిపి నుంచి గెలిచిన ఆయన 2019లో తెలుగుదేశం నుంచీ పోటీ చేసి గెలిచారు. ఇప్పుడు మళ్లీ అద్దంకి నుంచి భారీ మెజార్టీతో ఐదో విజయం సొంతం చేసుకున్నారు. గత ప్రభుత్వ హయాం లో గొట్టిపాటిని వైసిపి ప్రభుత్వం అన్ని రకాలుగా ఆర్థిక వేధింపులకు గురిచేసింది. క్వారీలను మూసేయించింది. ఫ్యాక్టరీలకు నష్టం చేశారు. జిల్లాలోని కొందరు వైసిపి పెద్దల ప్రోద్భలంతోనే ఇదంతా చేశారు. ఆయన అన్నీ తట్టుకొని నిలబడ్డారు. ఇబ్బందు లను భరించారు. ఉమ్మడి ప్రకాశంజిల్లాలో పార్టీ బలోపేతానికి ఆయన కీలకపాత్ర పోషించారు. పార్టీలో ఉన్న ఇన్‌ఛార్జిలందరూ తక్కువ వయస్సులో ఉన్నవారే.. వీరందరినీ నడిపించ డంలో క్రియాశీలకంగా ఉన్నారు. లోకేష్ పాదయాత్రలోనూ గొట్టి పాటి పాత్ర కీలకంగా ఉంది. అధినేత చంద్ర బాబు వద్ద మంచి ప్రాధా న్యత ఉంది. ఈ ఎన్నిక ల్లోనూ ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో తెలుగుదేశం అభ్యర్థుల గెలుపులోనూ, తెరచాటు వ్యూహాల్లోనూ కీలకంగా ఉన్నారు. ఈ కారణాల రీత్యా గానీ, గొట్టిపాటి కుటుంబానికి ఉన్న రాజకీయ ప్రాధాన్యతల రీత్యా గానీ ఇప్పుడు ఆయనకు మంత్రి పదవి ఖాయమనే చర్చ పార్టీ వర్గాల్లో ఉంది. గతంలో గొట్టిపాటి హనుమంతరావు కూడా చంద్రబాబు మంత్రివర్గంలో కొన సాగుతూ అనారోగ్య కారణంలో చనిపోయిన సంగతి తెలిసిందే.. ఇప్పుడు మళ్లీ గొట్టిపాటికి మంత్రివర్గంలో అవకాశం ఉంటుందనే భావి స్తున్నారు. ఇక ఎస్సీ వర్గాలకు ప్రాధాన్యత వస్తే వరుసగా మూడు విజయాలతో హ్యాట్రిక్ కొట్టిన కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలావీరాంజనేయ స్వామి రేసులో ఉన్నారు. ఆయనకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. పార్టీకి నిబద్ధతతో ఉన్న ఎమ్మెల్యేగా పేరుంది. గత ఐదేళ్లలోనూ నియోజకవర్గంలో క్రియాశీలకంగా ఉన్నందునే తిరిగి మూడోసారి ఆయన సునాయాసంగా మంత్రి ఆదిమూలపు సురేష్‌పై భారీ మెజార్టీతో గెలిచారు. బీసీ కోటాలో మరో హాట్రిక్ ఎమ్మెల్యే రేపల్లె నుంచి గెలిచిన అనగాని ▶ 2లో

ఎన్నికల ప్రక్రియ విజయవంతం

- ఉద్యోగుల సమిష్టి కృషి, ప్రజల సహకారం వల్లే..
- నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి 79 కేసులలో 562 మంది అరెస్టు
- రూ.5.99 కోట్ల విలువ చేసే సొత్తు సీజ్
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్‌బాషా

మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఉద్యోగుల సమిష్టి కృషి, జిల్లా ప్రజలు అందించిన సహకారంతో బాపట్ల జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతా వరణంలో విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఒక పార్లమెంట్, ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియలను ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించామ న్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల నిబంధనలకనుగుణంగా 85 సంవత్స రాలు పైబడిన వద్ధులకు, వికలాంగులకు హోమ్ ఓటింగ్ నిర్వహించామన్నారు. తరువాత ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందికి, సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహించమన్నారు. అనంతరం ప్రధాన ఘట్టమైన పోలింగ్‌ను మే 13న ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడా రీపోలింగ్ అవసరం లేకుండా విజయవంతంగా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. చివరగా ఎన్నికల ప్రక్రియలో ముగింపు ఘట్టమైన కౌంటింగ్‌కు విస్తత ఏర్పాట్లు చేసి విజయ వంతంగా పూర్తి చేసామన్నారు. ఇందుకు సహకరించిన పోలీస్ యంత్రాంగానికి, ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రత్యేకంగా తమ వంతు సహాయ సహకారాలు అందించిన మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లా డుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియలు జరిగేందుకు పోలీస్ శాఖలో ఉన్న హోంగార్డు నుండి డిఎస్పీల వరకు ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా, నిబద్ధతతో, సమర్ధవంతంగా విధులు నిర్వహించారన్నారు. అక్కడక్కడ చెదురుమొదురు ఘటనలు చోటుచేసుకున్నప్ప టికీ త్వరితగతిన స్పందించి శాంతిభద్రతలను పరిరక్షించారన్నారు. సమాచారాన్ని ప్రజలకు చేరవేయ్యడంలో, ఏవైనా సమస్యలు ఉంటే వాటి గురించి సమాచారం పోలీస్ శాఖకు అందించడంలో మీడియా ప్రతినిధులు ఎంతగానో సహాయపడ్డారన్నారు.

ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుండి జిల్లాలో శాంతిభద్రతలను నెలకొల్పటానికి తీసు కున్న ముందస్తు చర్యలో భాగంగా 532 కేసులలో 4,253 మందిని బైండోవర్ చేశా మన్నారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి రూ.1,74,13,812 నగదు, రూ.56,39,813 విలువ కలిగిన 28,396 లీటర్ల మద్యాన్ని, రూ.67,16,492 విలువ కలిగిన 934.45 గ్రాముల బంగా రాన్ని, రూ.3,75,448 విలువ ▶ 2లో

వైసిపి కార్యాలయం బయట ఏర్పాటుచేసిన టులెట్ బోర్డు

వైసిపి కార్యాలయానికి 'టు లెట్' బోర్డు..

రంగులు కూడా మార్చిన వైనం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి శుక్రవారం రంగులు మార్చారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోవటం, కొండపి నియోజక వర్గంలో కూడా వైసిపి ఓటమితో ఇప్పటివరకు ఆ పార్టీ కార్యాలయానికి ఉచితంగా బిల్డింగ్‌ను ఇచ్చిన తండ్రికొడుకులు షేక్ ఇస్మాయిల్, షేక్ లియాఖత్ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకు న్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రంగులను తొలగించి మొత్తం వైట్ వాష్ చేసేవారు. గత ఐదు సంవత్సరాలకుపైగా కార్యాలయాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసమే నిర్మించారు. పార్టీ కార్యకలాపాలు మొత్తం డాక్టర్ మాదాసి వెంకయ్య, వరికూటి అశోక్‌బాబు.. అనంతరం డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో ఇక్కడి నుంచే నడిచాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోవడం, ఇక్కడ పోటీ చేసిన ఆదిమూలపు సురేష్ కూడా ఓడిపోవడంతో ఇస్మాయిల్, లియాఖత్ వైసీపీ కార్యాలయాన్ని స్వాధీనం చేసుకొని.. కార్యాలయాన్ని అద్దెకిస్తామని 'టు లెట్' బోర్డు పెట్టడం చర్చనీయాంశంగా మారిపోయింది. కొండపి నియోజకవర్గానికి సంబంధించి శింగరాయకొండలో డాక్టర్ ఆదిమూలపు సురేష్ నివాసంతో పాటు క్యాంపు కార్యాలయం కూడా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ క్యాంపు కార్యాలయం కూడా మూతపడింది.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 54/2016

షేక్ పకీర్ సాహెబ్ వగైరాలు ..వాదులు

Vs

ఆలమూరి మస్తాన్ (డైడ్) వగైరాలు ..ప్రతివాదులు

To:

D2: షేక్ ఆలమూరి సకినాబీ **W/o.** లేటు షేక్ ఆలమూరి మస్తాన్, **C/o.** షేక్ ఆలమూరి సైదా, చీమకుర్తి (వి,మం.), ప్రకాశం జిల్లా.

D3 షేక్ జాన్‌బీ, **W/o.** మదార్ వలి, గవర్నమెంట్ జూనియర్ కాలేజి రోడ్ ఎదురు, చీమకుర్తి (వి,మం.), ప్రకాశం జిల్లా.

D4 షేక్ ఆలమూరి సైదా, **S/o.** లేటు షేక్ ఆలమూరి మస్తాన్, గవర్నమెంట్ జూనియర్ కాలేజి రోడ్ ఎదురు, చీమకుర్తి (వి,మం.), ప్రకాశం జిల్లా.

D6 షేక్ చిన కమల్ బీ, **W/o.** కాలేషా, జండా చెట్టు బజారు, ముండ్లమూరు (వి,మం.), ప్రకాశం జిల్లా.

పై నెంబరు వాదులు దావా పరిహారం కోరి దావాదాఖలు చేసియున్నారు. కనుక మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్నచో **తే.25-07-2024** ది ఉదయం గం॥10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షంగా తీర్మానం చేయబడును.

వడ్డమాని శ్రీనివాసశాస్త్రి
అడ్వకేట్, దరిశి. ప్రకాశం జిల్లా
సెల్: 9440109385
స్థలం: దరిశి
తేది: 06-06-2024

మహారాజశ్రీ 1వ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P. No. 640/2022

Between:

కరుటూరి శ్రీవర్షిణి **-పిటీషనర్**

AND

కాగిత అనిల్‌కుమార్ మరియు వగైరాలు **-రెస్పాండెంట్స్**

2వ రెస్పాండెంట్: వేమూరి కావేరి ట్రావెల్స్, రిప్రజెంటెడ్ బై వేమూరి వినోద్‌కుమార్, ఓనర్ ఆఫ్ ది బస్ నెం. AP 39 TA 2841, షాప్ నెం. 18, 2వ ఫ్లోర్, 60 ఫీట్ రోడ్, గుప్తా స్కేవర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా - 523001.

పై నంబరు M.V.O.P. లో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీ హాజరు నిమిత్తం **ది. 18-6-2024వ తేదీన వాయిదా కలదు. కావున పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియ పరచుకోవలెను. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

రాజమహేంద్రవరం **పి.రవి,** అడ్వకేట్
ది.6-6-2024 రాజమహేంద్రవరం

శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈవో సుభద్ర

శిక్షణతో వృత్తి నైపుణ్యం: డిఈఓ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఉపాధ్యాయులు వృత్తి నైపుణ్యం పెంచుకోవచ్చునని డీఈవో డి సుభద్ర అన్నారు. మండలంలోని మైనంపాడు డైట్‌లో గురువారం ప్రారంభమైన శిక్షణ తరగతుల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఒకటి రెండు తరగతులు బోధించే ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జ్ఞాన ప్రకాష్ కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఈవో సుభద్ర మాట్లాడుతూ డిఆర్పీలు శిక్షణా కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని తద్వారా వారు మండల స్థాయిలో జరగబోయే శిక్షణా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. శిక్షణ కార్యక్రమానికి కోర్సు డైరెక్టర్‌గా డైట్ సీనియర్ లెక్చరర్ సోమా సుబ్బారావు వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రమేష్, ఎంఈఓలు శివాజీ, బాలాజీ, జిల్లా కోఆర్డినేటర్ ఎం సుబ్బారావు, డైట్ లెక్చరర్స్ రవీంద్రప్రసాద్, నర్మదాదేవి, సంజీవరావు, పావని, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

వివిధ అంశాలపై బోధన

ప్రజాశక్తి-సంతనూతలపాడు

స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం ప్రారంభంలో విద్యార్థుల చేత కథలు చెప్పించారు. కథలు చదివించారు. అనంతరం వివిధ అంశాలపై ఉపాధ్యాయుడు సూర్య క్లాసు బోధించారు. తరువాత జనరల్ నాలెడ్జ్ పరీక్షలను అర్చకులు శివరామకృష్ణ నిర్వహించారు. గ్రంథపాలకుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

వికలాంగ బాలబాలికల గుర్తింపు సర్వే

ప్రజాశక్తి-కొమరోలు: ప్రకాశం జిల్లా కొమరోలు మండలం ఎంఈఓ వెంకటరత్నం ఆధ్వర్యంలో గురువారం నాడు కొమరోలు మండలంలోని వివిధ గ్రామాలలో వికలాంగ బాలబాలికలను గుర్తించారు. మూగ, చెవిటి, అంగవైకల్యం, అంధత్వం కలిగిన బాలబాలికలు ఐదుగురిని గుర్తించారు. తలసేమియా వైకల్యం కలిగిన బాలికలు రెడ్డి చర్ల గ్రామంలో ముగ్గురు ఉన్నారు. మల్లారెడ్డిపల్లె గ్రామంలో ఇద్దరిని గుర్తించి వివరాలను నమోదు చేశారు. ఎంఈఓ వెంకటరత్నం, ఐఈ ఆర్‌పీలు ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ సరస్వతి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియ విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

కలిగిన 4.2 కేజీల వెండి, రూ.3,00,54,912 విలువ కలిగిన వాహనాలను, ఉచిత పంపకాలు చేసే వస్తువులను సీజ్ చేశామన్నారు. మొత్తం రూ.5,99,94,577 విలువ కలిగిన నగదు, మద్యం, వాహనాలను, ఇతర వస్తువులను సీజ్ చేశామన్నారు. ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, ఎన్నికల తరువాత ఘర్షణలకు పాల్పడిన వారిపై మొత్తం 79 కేసులు నమోదు చేసి 562 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడిన వారిపై 19 కేసులు నమోదు చేసి 30 మందిని అరెస్ట్ చేశామన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు పాల్గొన్నారు.

మంత్రివర్గంలో 'గొట్టిపాటి'.?

(మొదటిపేజీ తరువాయి)

సత్యప్రసాద్ పేరు కూడా వినిపిస్తోంది. ఈయన కూడా పార్టీకి నిబద్ధతతో పనిచేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి సమన్వయంగా మహానాడు, లోకేష్ పాదయాత్రలకు తన వంతు సహకారం అందించారు. ఇప్పుడు ఈయన పేరు కూడా పరిశీలనలో ఉంటుందని భావిస్తున్నారు. ఎవరికి మంత్రి పదవి ఇస్తారనేది చూడాలి. అనేక కోణాల్లో అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. సీనియారిటీని, అన్ని కష్టాలు తట్టుకొని నిలబడ్డ వారికి ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. ఐదు సార్లు గెలిచిన గొట్టిపాటికి మాత్రం పదవి వస్తుందని పార్టీవర్గాల్లో చర్చ సాగుతోంది.

వేలం నోటీసు

మహారాజశ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

EP No. 7/2023
IN
OS No. 15/2022

పేరం వెంకట నరసారెడ్డి ....DHR

వర్సెస్

తానికొండ నవీన్ వురఫ్ నవీన్ చౌదరి ...JDR

ఈ క్రింది షెడ్యూలు దాఖలా JDR తాలుకు ఆస్తిని DHR డిక్రీ బాకీ రాబట్టు కొను నిమిత్తం **తే.04-07-2024 ది.ఉ॥10-30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట వేలం జరుపబడును. కనుక ఆసక్తి గల వారు వేలంలో పాల్గొని కోర్టు వారి షరతులు ప్రకారం పాట పాడుకొనవలెను.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, దర్శి సబ్ డిస్ట్రిక్ట్, దర్శి మండలం, రాజంపల్లి గ్రామం, సర్వే నెంబరు 250/1డి తదుపరి సబ్ డివిజన్ నెం.250/1డి2, ప్లాటు నెం.72, విస్తీర్ణం య. 0-05.050 సెంట్లు లేదా 244.444 చ॥గ॥ ఖాళీ స్థలం ఇందులో నిర్మించిన ఆర్‌సిసి డూప్లెక్సు బిల్డింగు యిందుకు **హద్దులు:** తూ॥ ప్లాటు నెం. 65 (44 అ), ద॥ ప్లాటు నెం.71 (50 అ), ప॥ 20 అడుగుల సిమెంటు రోడ్డు (44 అ), ఉ॥ 33 అడుగుల సిమెంటు రోడ్డు (50 అ).

D.H.R విలువ : రూ.15,00,000/-
అమీనా విలువ : రూ.75,00,000/-
మార్కెట్ విలువ : రూ.22,55,212/-

వేలం తేది : 04-07-2024

వి. శ్రీనివాసశాస్త్రి,
అడ్వకేట్స్, దర్శి.
సెల్ :94401 09385
దరిశి
తేది: 06-06-2024

డాక్యుమెంట్లు పోయినవి

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, భట్టిప్రోలు గ్రామానికి చెందిన బోడపాటి రమాదేవి W/o సాయి సత్యనారాయణ అను నాకు భట్టిప్రోలు గ్రామంలో నాకు హక్కు గల ఇంటి నెం.20-88 రు కు సంబంధించిన పాత దస్తావేజులు అనగా నా తండ్రి గోపాళం వెంకట సుబ్బారావు గారి పేరున భట్టిప్రోలు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నం.1262/1978 మరియు 480/1997 ర్లు గల రెండు ఒరిజినల్ దస్తావేజులను ఈనెల 5 వ తేదీన భట్టిప్రోలు గ్రామంలో నా ఇంటి నుంచి జిరాక్స్‌లు తీసుకొను నిమిత్తం మెయిన్ రోడ్ లోని షాపుకు వెళుతుండగా మార్గమధ్యంలో దస్తావేజుల కవరు జారిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు పంపగలరు.

ఇట్లు
బోడపాటి రమాదేవి, భట్టిప్రోలు
సెల్ నం.**9866854136.**

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో...
Dsipute No: 282/2022

బిట్వీన్:
వెంకట తిరుమల చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, నరసరావుపేట. ...Disputant

V/S

చిట్టెటి చెంచు కృష్ణయ్య మరియు ఇతరులు. . ...Opponents

Notice as per rule 50 of the A.P chitfund Rules 2008.

Opponent 3) చంద్రగిరి రామారావు (age 50) S/o వీరాచారి, స్కూల్ అసిస్టెంట్, జిల్లా పరిషత్ హైస్కూల్, రేటూరు గ్రామం, కాకుమాను మండలం, బాపట్ల జిల్లా.

పైన తెలిపిన Dispute కు సంబంధించి వెంకట తిరుమల చిట్ ఫండ్ కంపెనీ వారు మీపై చిట్ రిజిస్ట్రార్ గారి కోర్టులో పై నెం. పైన Dispute దాఖలు చేసి ఉన్నారు. అందుకు సంబంధించి ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు జారీ చేసినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందు వలన పై నెం. Dispute లో మీకు నోటీసులు జారీ కాగలందులకు గాను ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచవలసిందిగా కోర్టు వారు ఆర్డరు వేసినారు. కావున మీరు ది. 22-06-2024 న ఉదయం 10:30 నిమిషాలకు నరసరావుపేట చిట్ రిజిస్ట్రార్ గారి కోర్టులో స్వయంగా కానీ లేదా న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

వాయిదా ది. 22-06-2024.

ఇట్లు.
మేనేజర్/ఫోర్ మెన్,
వెంకట తిరుమల చిట్ ఫండ్ P. LTD,
నరసరావుపేట పల్నాడు జిల్లా.

దావా సమను
అండర్ ఆర్డరు 5 రూల్ 1 & 5 ఆఫ్ సి.పి.సి.
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.286/2021

వేమూరి వెంకటేశ్వరరావు ...వాది

వర్సెస్

ద్వారశిల శాంతి కుమార్‌రెడ్డి ..ప్రతివాది

టు

ప్రతివాది :
ద్వారశిల శాంతి కుమార్ రెడ్డి తండ్రి పిచ్చి రెడ్డి
సాకిన్: పాతపాడు గ్రామం, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు న వాది దావా పైకంకోరి మీ పైన దావా దాఖలు చేసియున్నారు. గనుక మీకు ఆక్షేపణలు ఉన్నచో తేది:30-07-2024 ది పగలు 10.30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనేది. లేనిచో మిమ్ములను ఎక్స్ పార్టీగా తీర్మానించబడునని తెలుసుకొనేది.

// బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు //

వాయిదా తేది: 30-07-2024
కనిగిరి
తేది : 06-06-2024

అబ్దుల్ గఫార్ షేక్.
వాది తరపు న్యాయవాది
కనిగిరి, ప్రకాశం జిల్లా
సెల్.**9441786390**

మహారాజ శ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S.No.564/2021

కెనరా బ్యాంక్, మెయిన్ బ్రాంచ్, నెల్లూరు బస్టాండ్, ఒంగోలు ..... వాది

మరియు

బొడ్డపాటి రాంబాబు మరొకరు ...ప్రతివాదులు

To :
D1) Boddapati Rambabu,
Son of Sesha Rao, R/o.Door No.2-36,
Gummalampadu Village,
Santhanuthalapadu
Mandal Prakasam District.

పై కేసులో మీకు నోటీసు నిమిత్తం అనేక పర్యాయాలు రిజిష్టరు పోస్టుద్వారా, కోర్టుద్వారా నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, కోర్టువారి వుత్తర్వుల ప్రకారం ఈ పేపరు ద్వారా మీకు నోటీసు పంపడమైనది. కావున మీరు 20-06-2024వ తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం 10-30 గంటలకు స్వయంగా గాని, లాయరుద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియడల మీపరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా తెలియపరచటమైనది.

వాయిదా తేది : 20-06-2024 ఇట్లు

బొడ్డు రామలింగం
వాది తరఫున న్యాయవాది
ఒంగోలు

నోటీసు
అండర్ ఆర్డరు 21 రూలు 66 ఆఫ్ సి.పి.సి.
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం.67/2019/
ఓ.ఎస్. నెం.57/2018

వేమూరి వెంగళరావు ..పిటిషనర్/డిక్రీ హోల్డర్

వర్సెస్

రామగిరి నాయబ్ రసూల్ .... రెస్పాండెంట్/జడ్జిమెంట్ డేటార్

టు

ప్రతివాది :
రామగిరి నాయబ్ రసూల్ తండ్రి నాగూర్,
వయస్సు 37 సం.లు
సాకిన్ : పోలవరం గ్రామం, కనిగిరి మండలం,
ప్రకాశం జిల్లా

పై నెంబరు పిటీషన్‌లో పరిహారములు కోరి పిటిషనర్/డి.హెచ్.ఆర్. మీ పైన ఇ.పి.దాఖలు చేసియున్నారుగనుక మీకు ఆక్షేపణలు ఉన్నచో తేది : 21-06.2024 ది పగలు 10.30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనేది. లేనిచో మిమ్ములను ఎక్స్‌పార్టీగా తీర్మానించబడునని తెలుసుకొనేది.

// బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు //

వాయిదా తేది: 21-06-2024
కనిగిరి
తేది : 06-06-2024

అబ్దుల్ గఫార్ షేక్.
పిటిషనర్/డి.హెచ్.ఆర్.తరపు న్యాయవాది
కనిగిరి, ప్రకాశం జిల్లా
సెల్.**9441786390**

इंडियन बैंक | ఇండియన్ బ్యాంక్
इलाहाबाद ALLAHABAD

గుంటూరు బ్రాంచి, గుంటూరు, గుంటూరు జిల్లా

స్వాధీనత ప్రకటన

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత మరియు హామీదారులు : మెస్సర్స్ విజయలక్ష్మి ట్రేడర్స్, ప్రొ॥ శ్రీ గజవల్లి వెంకట సత్యనారాయణ,** ఎ-24-11-191, టిఎస్ఆర్ హార్డ్‌వేర్ ప్రక్కన, పట్నం బజారు, గుంటూరు. **హామీదారులు : 1) శ్రీ గజవల్లి వెంకట సత్యనారాయణ,** తండ్రి : వెంకటేశ్వర్లు, చిరునామా 01 : డి.నెం. 4-5-61/16, సాయిబాబా రోడ్డు, 2వ లైన్, శాంతి నగర్, చంద్రమౌళినగర్, గుంటూరు - 522006. చిరునామా 02 : ప్లాట్ నెం. 101, బృందావన్ అపార్ట్‌మెంట్, సాయిబాబా రోడ్డు, రింగ్ రోడ్డు, గుంటూరు - 522006. **2) శ్రీమతి గజవల్లి శారద,** భర్త : వెంకట సత్యనారాయణ, చిరునామా 01 : డి.నెం. 4-5-61/16, సాయిబాబా రోడ్డు, 2వ లైన్, శాంతి నగర్, చంద్రమౌళినగర్, గుంటూరు - 522006. చిరునామా 02 : ప్లాట్ నెం. 101, బృందావన్ అపార్ట్‌మెంట్, సాయిబాబా రోడ్డు, రింగ్ రోడ్డు, గుంటూరు - 522006. **హామీదారు / తనఖాదారు : మెస్సర్స్ విజయత్రిపుర కోల్డ్ స్టోరేజ్ (పార్టనర్ షిప్ ఫర్మ్),** కేశినేనిపల్లి, త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా, ఎపి.వారు ది. 25-03-2024 నాటికి చెల్లించవలసిన బకాయి సొమ్ము **రూ. 4,17,12,374.00/- (అక్షరాల నాలుగు కోట్ల పదిహేడు లక్షల పన్నెండు వేల మూడు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే)** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది. 26-03-2024న డిమాండ్ నోటీసు** ను జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు బకాయిసొమ్ము చెల్లించడంలో విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 మరియు 9 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని **ది. 31-05-2024న స్వాధీనత** తీసుకోవడమైనది ఋణగ్రహీతకు / చట్టపరమైన వారసులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ఇచ్చి తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలైనా బ్యాంక్ వారికి ది. 25-03-2024 నాటికి చెల్లించవలసిన బకాయి సొమ్ము **రూ. 4,17,12,374.00/- (అక్షరాల నాలుగు కోట్ల పదిహేడు లక్షల పన్నెండు వేల మూడు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీలకు లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(8) లోని నిబంధనలను మరియు దానిపై రూపొందించిన నిబంధనలను దృష్టిలో ఉంచుతాము. ఇది ఋణగ్రహీత సెక్యూరిటీలపై విముక్తిపొందే హక్కులతో వ్యవహరిస్తుంది.

స్థిరాస్తుల వివరములు

షెడ్యూల్ : భద్రతా ఆసిక్తి సృష్టించబడిన ఆస్తుల నిర్దిష్ట వివరాలు ఇక్కడ పేర్కొనబడ్డాయి :

ఎ. తనఖా పెట్టబడిన ఆస్తులు : సంబంధిత డాక్యుమెంట్ నెం. 13359/2020 : ప్రకాశం జిల్లా, మార్కాపురం ఎస్.ఆర్.ఓ. దూపాడు గ్రామం, కేశినేని గ్రామ పంచాయితీ, త్రిపురాంతకం మండలం వద్ద మొత్తం ఎకరా 3.00 సెంట్ల భూమి అందలి డి.నెం. 290/2 వద్ద ఎకరా 0.15 సెంట్లు, డి.నెం. 291 సబ్ డివిజన్ డి.నెం. 291/1ఎ వద్ద ఎకరా 2.85 సెంట్లు అందలి 14520 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు :** మందగిరి రాజేశ్వరి, **దక్షిణం :** రోడ్డు మరియు కోల్డ్ స్టోరేజ్, **పడమర :** గిలక పెద్దన్న, గిలక నాగయ్య మరియు కోల్డ్ స్టోరేజ్, **ఉత్తరం :** వంద యోగయ్య, గిలక బక్కయ్య

బి. తనఖా పెట్టబడిన ఆస్తులు : సంబంధిత డాక్యుమెంట్ నెం. 4898/2016 : ప్రకాశం జిల్లా, మార్కాపురం ఎస్.ఆర్.ఓ. దూపాడు గ్రామం, కేశినేని గ్రామ పంచాయితీ, త్రిపురాంతకం మండలం, అసిస్‌మెంట్ నెం. 385, దూపాడు ఆర్.ఎస్.నెం. 291 సబ్ డివిజన్ డి.నెం. 291/1ఎ వద్ద 7260.0 లేదా 6098.4 చ॥మీ॥ల విస్తీర్ణంలోని బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** బర్మా వెంకటేశ్వరరావు తదితరులు, **దక్షిణం :** కె.జి. రోడ్డు మరియు సి. హెచ్. సత్య, **పడమర :** బర్మా వెంకటేశ్వరరావు తదితరులు, **ఉత్తరం :** తోకల పెద్దన్న, గిలక పెద్దనాగయ్య తదితరులు. పై సరిహద్దుల మధ్య 19200 చ॥అ॥ల విస్తీర్ణంలోని ఆర్‌సిసి కోల్డ్ స్టోరేజ్ మరియు 7480 చ॥అ॥ల డాబా దానికి చెందిన ఫిట్టింగ్స్ మరియు ఫిక్చర్స్‌తో సహా.

సి. హైపోథికేటెడ్ అస్సెట్స్ : పైన పేర్కొన్న షెడ్యూల్ ఎ & బి ఆస్తుల చిరునామాలో ఉన్న ప్రాంగణంలో ఉంచబడిన ఆగ్రో ఉత్పత్తులకి చెందిన స్టాక్స్

తేది : 31-05-2024
ప్రదేశం : గుంటూరు

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

ప్రజాశక్తి
శుక్రవారం 7 జూన్ 2024

విద్యకు అవరోధంగా మారిన..

జీవో 117ను రద్దు చేయాలి

ఆపస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ బాలాజీ

మాట్లాడుతున్న అపస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలాజీ

ప్రజాశక్తి -కనిగిరి

విద్యకు అవరోధంగా మారిన జీవో 117ను రద్దు చేయాలని ఆపస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. బాలాజీ కోరారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా శిక్షణా తరగతులు కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జునరావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన దీర్ఘకాలిక ఆర్థిక బకాయిలపై నూతన ప్రభుత్వం దష్టి సారించాలని కోరారు. నూతన ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాష్ట్ర సంఘటన కార్యదర్శి సిహెచ్. శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘ కార్యకర్తలు పాఠశాలల అభివద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. డిఇఒ ఫుల్‌లో పండితుల పోస్టును అప్‌గ్రేడ్ చేయాలన్నారు. 2003 డిఎస్‌సి వారికి పాత పెన్షను స్కీం వర్తింపజేయాలన్నారు. వీలైనంత త్వరగా మెగా డిఎస్‌సిని నిర్వహించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి టి. దిలీప్ చక్రవర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఆపస్ ముందుంటుందన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్ పూర్తిచేసిన డిఇఒకు అభినందనలు తెలియజేశారు. జిల్లా గౌరవ సలహాదారు కె.వీరాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాజిటివ్ దక్పథంతో ఉండాలన్నారు. విద్యార్థులలో సజనాత్మకతను వెలికి తీయడంలో సహాయకారులుగా పని చేయాలని కోరారు. ఆపస్ ద్వారా సాధించబడిన ఏకీకత సర్వీసు రూల్స్ ఫలాలను ఉపాధ్యాయులకు అందించాలన్నారు. సిపిఎస్ రద్దుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవాలన్నారు. ఇహెచ్‌ఎస్ పథకాన్ని సరిచేసి సక్రమంగా వినియోగం లోకి తేవాలన్నారు. ఎపి జిఎల్ఐ మిస్సింగ్ క్రెడిట్‌లను గత షెడ్యూల్ ఆధారంగా పరిష్కరించాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కె.వెంకటేశ్వరరెడ్డి, ప్రధానోపాధ్యాయులు కె.ప్రకాష్, కె.మాధవ శర్మ, జిల్లా బాధ్యులు కె. శంకర్రావు, గుణ ప్రసాద్, వై. కోటేశ్వరరావు , కె. నరసింహ, ఎంఎన్‌కె.శర్మ , వి.మార్కండేయులు , శంకర్ ,ఆర్. పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్‌మెన్ వీరంగం

ప్రజాశక్తి - మద్దిపాడు

మద్యం మత్తులో విద్యుత్ లైన్‌మెన్ వీరంగం సష్టించాడు. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని ఇనమనమేళ్ళురు సచివాలయంలో సీతారామ్ అను వ్యక్తి లైన్‌మెన్ పనిచేస్తున్నాడు. గురువారం సాయంత్రం ఐదు గంటల సమయంలో మద్యం తాగాడు. అనంతరం మద్దిపాడు ఎన్ హెచ్ 16 సర్వీస్ రోడ్‌లో కారు ఇష్టారాజ్యం నడిపాడు. ముందు, ఎదురు వచ్చే వాహనదారులను భయాందోళనకు గురిచేశారు. అనంతరం స్థానిక కోస్టాలు సెంటర్ వద్ద టైలర్ షాప్ వద్దకు అర్ధ నగ్నంగా వెళ్లి తనకు దుస్తులు కుట్టాలని కొలతలు తీసుకోవాలని వారిని ఇబ్బంది పెట్టాడు. లైన్‌మాన్ బాధ్యాతా రాహిత్యంగా వ్యవహరించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ యన పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై ఎస్ఐ వి.మహేష్‌కు స్థానికుల సమాచారం అందించారు. లైన్‌మాన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని

గ్రామాల్లో అంధకారం

సిఎస్ పురంరూరల్ : మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. ఉరుముల కారణంగా విద్యుత్ స్తంభాలకు ఉన్న ఇన్సులేటర్లు పగిలి పోయాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గ్రామాల్లో అంధకారం నెలకొంది. విద్యుత్ అధికారులు యుద్ధప్రాతిప్రదికన మరమ్మతులు చేయించి విద్యుత్ సరఫరాను పునర్ధరించారు.

గ్రామాల అభివృద్ధికి కృషి : ఉగ్ర

స్థానికులతో మాట్లాడుతున్న డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

కనిగిరి నియోజక వర్గ అభివద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహా రెడ్డి చర్యలు చేపట్టారు. మండల పధిలోని భైరవకోనను గురువారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివద్ధికి, పార్టీ అభివద్ధికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. గ్రామస్తులకు ఉపయోగపడే ప్రధాన సమస్యలను గుర్తించి వాటిపరిష్కరించేందుకు కృషి చేయాలన్నారురు. ట్రిపుల్ ఐటి, నిమ్జ్, రైల్వే లైన్ పనులను పూర్తి చేయించడం ద్వారా నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివద్ధి చేస్తానని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లవేలా అండగా ఉంటానని ఈ సందర్భంగా ఉగ్ర భరోసా ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'నల్లూరి' జన్మదిన వేడుకలు

మాట్లాడుతున్న గుజ్జుల ఓబులేసు

ప్రజాశక్తి -మద్దిపాడు

ఎపి ప్రజా నాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజా నాట్యమండలికి ఉత్తేజాన్ని తెచ్చిన మహోన్నతమైన వ్యక్తిని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ఓబులేసు కొనియాడారు. మండల పరిధిలోని మారెళ్ళ గుంటపాలెం గ్రామంలోని ఆసరా కేంద్రంలో రాష్ట్ర ప్రజానాట్యమండలి గౌరవాధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) 90వ జన్మదిన వేడుకలను కామ్రేడ్ పొత్తూరి పేరయ్య- సుబ్బమ్మ కమ్యూనిటీ హాలులో గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆసరా కేంద్రం అధ్యక్షుడు చిడిపోతు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో ప్రజా కళాకారులను తీర్చిదిద్ది, వేల ప్రదర్శనలు ఇచ్చిన ఘన నల్లూరి వెంకటేశ్వర్లుకే దక్కుతుందన్నారు. నల్లూరి మారెళ్ళ గుంటపాలెం సంబంధించిన వ్యక్తి మాత్రమే కాదని, రాష్ట్ర కమ్యూనిస్టు, యువజన విద్యార్థి ఉద్యమాలకు మార్గదర్శని ఆయన కొనియాడారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ నల్లూరి వెంకటేశ్వర్లు ఈవయసులో కూడా ఆదర్శనీయమైన కమ్యూనిస్టుగా సేవలందిస్తున్నారని ప్రశంసించారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రనాథ్, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కెవివి.ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్. నారాయణ, ఆసరా కార్యవర్గ సభ్యులు నాతాని భూపతిరావు, రమేష్, ప్రజానాట్యమండలి నాయకులు పూర్ణచంద్రరావు, మద్దిపాడు ఎఎంసి మాజీ చైర్మన్ మండవ రంగారావు నల్లూరి వెంకటేశ్వర్లుతో తమకున్న అనుబంధాన్ని వివరించారు. అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు పూలమాలలు, శాలువాతో సత్కరించారు. రాష్ట్ర కమ్యూనిస్టు సమితి, రాష్ట్ర ఎఐటిసియు తరపున గుజ్జుల ఓబులేసు, ఆర్.రవీంద్రనాథ్ నల్లూరికి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ప్రజానాట్య మండలి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బాలిక మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ అనిత

అర్ధవీడులో బాలిక హత్య

ప్రజాశక్తి-అర్ధవీడు

బాలికను గుర్తుతెలియని వ్యక్తి గొంతు కోసి హత్య చేసిన ఘటన గురువారం చోటు చేసుకుంది. కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. అర్ధవీడుకు చెందిన పుచ్చకాయ రమణారెడ్డి, వెంకట రంగారెడ్డి అన్నదమ్ములు. రమణారెడ్డికి పిల్లలు లేకపోవడంతో తమ్ముడు వెంకట రంగారెడ్డి కుమార్తె సాన్వికరెడ్డి(9)ని పెంచుకుంటున్నారు. రమణారెడ్డి స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. పెంపుడు తండ్రి రమణారెడ్డి గురువారం ఉదయం బయటకు వెళ్లి.. మధ్యాహ్నం ఇంటికి వచ్చే లోపు కూతురు వరండాలో ఉన్న బెడ్రూంలో పడి ఉండటం గమనించాడు. గొంతు దగ్గర దిండు ఉంది. రమణారెడ్డి దిండు తీసి.. చూడగా సాన్వికరెడ్డి గొంతు కోసి.. రక్తం కారుతోంది. దీంతో అతను వెంటనే బెడ్‌రూమ్‌లో ఇంట్లో ఉన్న భార్యని పిలిచాడు. ఇద్దరూ కలిసి బాలికను ఆర్‌ఎంపి దగ్గరికి తీసుకెళ్లారు. ఆర్‌ఎంపి పరిశీలించి.. అప్పటికే మతి చెందినట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్‌టీం ఆధారాలు సేకరించింది. సిఐ రామకోటయ్య, అర్ధవీడు ఎస్ఐ ఎం.అనిత కేసును దర్యాప్తు చేస్తున్నారు.

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

అడ్డాకుల శేఖర్ (ఫైల్)

అప్పుల బాధ, కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన దోర్నాల పట్టణంలోని ఇందిరా నగర్‌లో గురువారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... అడ్డాకుల శేఖర్(37) అనే యువకుడికి ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నాయి. అప్పులతో బాధపడుతున్నాడు. దీనికి తోడు కుటుంబ కలహాలు కూడా ఉండడంతో మనస్తాపానికి గుయ్యారు. ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్యా పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తూర్పు వీరాయపాలెంలో ఘర్షణ నలుగురికి గాయాలు

ప్రజాశక్తి-దర్శి

మండల పరిధిలోని తూర్పు వీరయపాలెం గ్రామంలో బుధవారం రాత్రి ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో నలుగురికి గాయాలయ్యాయి. పలువురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుమన్ తెలిపారు. అందిన వివరాల ప్రకారం... బుధవారం రాత్రి టిడిపి నాయకులు బాణాసంచా కాల్చారు. అవి ఎగిరి వైసిపికి చెందిన వారి ఇంటిపై పడింది. ఈ విషయంపై టిడిపి, వైసిపి వారి మధ్య గొడవ జరిగింది. చివరకూ గొడవ ఘర్షణగా మారింది. ఇరు వర్గాల మధ్య కొట్లాట జరిగింది. ఈ ఘర్షణలో టిడిపికి చెందిన యోగేశ్వరరావు, ఉలవ సురేష్, వైసిపికి చెందిన ముప్పరాజు వెంకటేశ్వర్లు, కోటేశ్వరమ్మకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేస్తున్నారు. ఇరు గ్రూపులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుమన్ తెలిపారు.

పోపూరికి ఎంఎల్ఎ ఏలూరి సంతాపం

ప్రజాశక్తి - పర్చూరు

పోపూరి వెంకటేశ్వర్లు

మండలంలోని ఇనగల్లు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పోపురి శ్రీనివాసరావు తండ్రి పోపూరి వెంకటేశ్వర్లు మృతి పట్ల పర్చూరు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. పోపూరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోపూరి శ్రీనివాసరావును ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు ఫోనులో పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన మరణం కుటుంబ సభ్యులకు తీరనిలోటని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించారు.ద

టిడిపి మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణకు సత్కారం

మైనేనికి ఘన సత్కారం

ప్రజాశక్తి - కొల్లూరు

సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి నక్కా ఆనందబాబు, బాపట్ల పార్ల మెంటు అభ్యర్థి తన్నేటి కృష్ణ ప్రసాద్ ఘన విజయం సాధించిన సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆధ్వ ర్యంలో నియోజకవర్గంలోనే అత్యధిక మెజార్టీ సాధించి నందుకు (8059) టిడిపి మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ చేత కేక్ కట్ చేయించి శాలువా, పూలమాల తో ఘనంగా గురవారం సత్కరించారు. అనంతరం స్వీట్స్ పంచుకున్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మా ట్లాడుతూ మండలంలో టిడిపి, జనసేన, బిజెపి నాయ కులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి ఇంత మెజార్టీ సాధించినందుకు అభినందనలు తెలిపారు. ప్రతి సంక్షేమ పథకం ఇంటి దగ్గరకు అందేలా వచ్చే ప్రభుత్వం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు బొందలపాటి చలమయ్య, టిడిపి సీనియర్ నాయకులు సుంకర రామ్మోహన్ బాబు, గుమ్మడి శివ, కాసరనేని మోహన్, గోగినేని వెంకటేష్, ఎడ్ల శ్రీనివాస్, బుర్రి జగన్, జనసేన వీర మహిళ కమ్మెల లక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు వీరబద్రయ్య

టిడిపి విజయోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - వేటపాలెం

చీరాల నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి ఎం ఎం కొండయ్య గెలుపొందడ పట్ల కార్యకర్తల కృషి ఎంతో ఉందని టిడిపి సీనియర్ నాయకులు నాశిక వీరబద్రయ్య అన్నారు. మండలంలోని దేశాయిపేట పంచాయతీ రామానగర్లో టిడిపి ఘన విజయం సాధించిన సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. చంద్రబాబు, కొండయ్యకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తి హేమ సుందరరావు, పిచ్చుక వెంకట సుబ్బారావు, బుర్ర కవిత, పసుమర్తి రామారావు, గుత్తి పరమేశ్వరరావు, బుద్ధి నాగభూషణం, బొడ్డు వీరాంజనేయులు, మునగాల వెంకటేశ్వర్లు, మాచర్ల ఉమామహేశ్వరరావు, పసుమర్తి వెంకటేశ్వర్లు, బుద్ధి మల్లేశ్వరరావు, బుద్ధి వీర నాగేశ్వరరావు, జనగా వేణుబాబు, దండువాడి పెద్దోడు, గౌరభత్తుని వరదరాజులు, పెద్దోడు, షేక్ మాలే సాహెబ్, మందారపు నాగేశ్వరరావు, గుత్తి శ్రీనివాసరావు, దేవాన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శ్రీశైలంకు టిడిపి కార్యకర్తల పాదయాత్ర

ప్రజాశక్తి - పంగులూరు

రాష్ట్రంలో టిడిపి భారీ ఆదిత్యతో విజయం సాధించడంతోపాటు అద్దంకి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ వరుసగా ఐదోసారి అసెంబ్లీకి ఎంపిక కావడం పట్ల ఆనందా న్ని వ్యక్తం చేస్తూ టిడిపి కార్యకర్తలు శ్రీశైలంకు పాదయాత్ర చేపట్టారు. మండలంలోని రేణింగ వరం నుండి పాదయాత్రను టిడిపి మండల అధ్యక్షుడు రావూరి రమేష్ బాబు పసుపు జెండా ఊపి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భం గా టిడిపి సీనియర్ నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు మాట్లాడుతూ టిడిపి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అద్దంకి ఎంఎల్ఎ రవికుమార్‌కు భారీ ఆధిక్యతను ప్రజలు ఇచ్చారని అన్నారు. ప్రజలు ఈ ఐదేళ్లలో ఎదుర్కొన్న అనేక సమస్యలను పరిష్కరించేం దుకు తాము కృషి చేస్తామని చెప్పారు. టిడిపి విజయాన్ని ప్రతి ఒక్కరూ తమ విజయంగా ఆస్వాదిస్తున్నారని అన్నారు. అనంతరం టిడిపి నాయకుడు ఎల్లాల నాగిరెడ్డి నాయకత్వంలో కొల్లూరి సింగారావు, పత్తిపాటి వెంకటేశ్వర్లు, శివరాత్రి వీరయ్య, మోదుగుల వెంకటేశ్వం˜రెడ్డి, బోరెడ్డి శివారెడ్డి,

రేణింగవరం నుండి శ్రీశైలంకు టిడిపి పాదయాత్ర ప్రారంభం

మట్ట కొటయ్య, ఏసోబు, ఎల్లటూరి సుధాకర్, కాటూరి శివ, అంబటి వెంకటేశ్వరరెడ్డి, బండి కొండారెడ్డి ,పత్తిపాటి కార్తీక్, నార్నపాటి పవన్, కొల్లూరి ఈశ్వర్లు పాదయాత్రగా శ్రీశైలంకు బయలుదేరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గరిమిడి జగన్ మోహన్‌రావు, అల్లంనేని బ్రహ్మానందస్వామి, టిడిపి ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, ఇంటూరి పూర్ణచంద్రరావు, రేణింగవరం మాజీ సర్పంచ్ అమర్తపూడి ఏసోబు, గుడిబండ్ల ఆదిరెడ్డి, మస్తాన్ వలి, కోమటి ప్రసాద్, కాటా అంజయ్య పాల్గొన్నారు.

చంద్రన్న పాలన స్వర్ణ యుగం కానుంది

అద్దంకి ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

గతంలో ఎన్నడూ లేని విధంగా కనీవిని ఎరుగని రీతిలో భారీ మెజారిటీతో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ విజయం సాధించడంతో టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున గొట్టిపాటి నివాసానికి గురువారం తరలివచ్చారు. ఆయనను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ప్రజలందరి ఆశలు, ఆకాంక్షలు కనుగుణంగా టిడిపి ప్రభుత్వం పాలన కొనసాగు తుందని అన్నారు. సమస్యల పరిష్కారం లక్ష్యంగా కృషి చేస్తానని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాపాలన సాగిస్తామని అన్నారు. ఇంతటి ఘన విజయాన్ని భారీ మెజారిటీని

మాట్లాడుతున్న ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

అందించిన నియోజకవర్గ ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి శు భాభినందనలు తెలిపారు. ఈ విజయం ప్రజలందరి విజయంగా అభివర్ణించారు.

ఎన్నికల సమయంలోనే రాజకీయాలు

మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

ప్రజాశక్తి - బాపట్ల

ప్రజలు ప్రశాంత వాతావరణంలో సుఖశాంతులతో జీవించాలని కోరుతూ స్థానిక భావనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు మాజీ ఎంఎల్‌సి అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు. పట్టణంలో భావనారాయణ స్వామి క్షేత్రంలో ఆయన గురువారం ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా, ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు పార్టీలకతీతంగా తెలుగుదేశంను గెలిపించిన సందర్భంగా ఈ పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కూటమి ఆధ్వర్యంలో పరిపాలన అద్భుతంగా ఉంటుందని అన్నారు. ఎన్నికల సమయంలోనే

భావన్నారాయణస్వామి ఆలయంలో మాజీ ఎంఎల్‌సి అన్నం

రాజకీయాలు తప్ప ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక పార్టీలకు అతీతంగా ప్రజలు సోదర భావంతో మెలగాలని అన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

సంబరాలు చేసుకుంటున్న జనసేన కార్యకర్తలు

జనసేన కార్యకర్తల సంబరాలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక గంగవరం రోడ్డులోని జనసేన కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు బైబై జగన్ అంటూ నినాదాలు చేశారు. బాణసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పర్చూరు వెంకటేశు, మారుతి, మాదాల అశోక్, పసుపులేటి శ్రీను, పేరబత్తిన రమేష్, సీతయ్య, శ్రీనుమదలా శ్రీను, మహిళలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహం ధ్వంసం

ప్రజాశక్తి - సంతమాగులూరు

చెయ్యి విరిగిన వైఎస్ఆర్ విగ్రహం

మండలంలోని తంగేడుమల్లి గ్రామంలో స చి వా ల య ం సమీపంలోని వైఎస్ఆర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు గురువారం ధ్వంసం చేశారు. వైఎస్ఆర్ విగ్రహానికి చేతులు తొలగించారు. దీంతో గ్రామంలో టిడిపి, వైసిపి నేతల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ పి సురేష్ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

చంద్రబాబును కలిసిన నరేంద్ర వర్మ

చంద్రబాబును కలిసిన నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి జాతీయ అధ్యక్షులు, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబును బాపట్ల ఎంఎల్ఎ వేగేశన నరేంద్ర వర్మ కలిశారు. తాడేపల్లిలోని చంద్రబాబు నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు.

లోకేష్‌తో ఏలూరి సాంబశివరావు

లోకేష్‌ను కలిసిన ఎంఎల్ఎ ఏలూరి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మంగళగిరి నుండి అత్యధిక మెజారిటీతో ఎంఎల్ఎగా గెలుపొందిన టీడీపీ యువనేత, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను పర్చూరు నుండి మూడవ సారి ఎంఎల్ఎగా హ్యాట్రిక్ విజయం సాధించిన ఏలూరి సాంబశివరావు మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి సాధించిన విజయం పట్ల లోకేష్ కృషిని ఏలూరి ప్రశంసించారు. ఈ సందర్భంగా పర్చూరు నుండి హ్యాట్రిక్ విజయం సాధించిన ఏలూరికి లోకేష్ అభినందనలు తెలిపారు.

లోకేష్‌ను సత్కరిస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

లోకేష్‌ను కలిసిన కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

ఎంఎల్ఎ మద్దులూరి మాలకొండయ్య, యువ నాయకులు గౌరీ అమర్నాథ్, డాక్టర్ మహేందర్ నాథ్ మంగళగిరి ఎంఎల్ఎ, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా గురువారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి జీడిపప్పు మాలతో సత్కరించారు. ఘనవిజయం సాధించిన కొండయ్యకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయం మనందరిపై ఎంతో బాధ్యత పెంచిందని అన్నారు. ప్రతిక్షణం ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేద్దామని అన్నారు. కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. వారి వెంట ఎన్నికల పరిశీలకులు ముప్పవరపు వీరయ్య చౌదరి ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - వేమూరు

కొల్లూరు మండలం గాజులంక గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ఆరవ కొండలు గురువారం గుండెపోటుతో చెందారు. సమాచారం తెలుసుకున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. తన వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబానికి సానుభూతిని తెలిపి ఓదార్పు అందించారు. ఆ కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

నేతలకు అందని ఓటరు నాడి

- దర్శిలో తారుమారైన నాయకుల అంచనాలు
- ఉత్కంఠ పోరులో వైసిపి అభ్యర్థి గెలుపు

ప్రజాశక్తి-దర్శి

2024 సార్వత్రిక ఎన్నికల్లో దర్శి నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో టిడిపి, వైసిపి నాయకులు వేసుకున్న అంచనాలు తప్పాయి. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి, జనసేన, బిజెపి కూటమి విజయదుందుభి వినోగించింది. అయితే దర్శి మాత్రం వైసిపి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి విజయం సాధించారు. ఐదు మండలాలలో ఎవరి అంచనాలు వారే గెలుపుపై ధీమాతో ఉన్నారు. దర్శి నియోజకవర్గంలో దొనకొండ, కురిచేడు, దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాలు ఉన్నాయి. ఇరు పార్టీల నాయకులు ఓటర్లకు పెద్దఎత్తున నగదు పంపిణీ చేశారు. రాష్ట్రంలోనే అత్యధికంగా దర్శి నియోజక వర్గంలో 91 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ సరళి చూసిన తర్వాత ఇరు పార్టీల నేతలు గెలుపుపై ధీమాతో ఉన్నారు. మొదట నుంచి వైసిపి నాయకులు దొనకొండ, దర్శి, తాళ్లూరు మండలాల్లో మెజార్టీ వస్తుందని గెలుపుపై ధీమాతో ఉన్నారు. కురిచేడు, దర్శి, ముండ్లమూరు మండలాలపై మెజార్టీ వస్తుందని తప్పక విజయం సాధిస్తామని టిడిపి నాయకులు గెలుపుపై ధీమాతో ఉన్నారు. దొనకొండ మండలంలో వైసిపికి 719 ఓట్లు మెజార్టీ వచ్చింది. వైసిపి నాయకుల 3 వేల మెజార్టీ వస్తుందని అంచనా వేశారు. టిడిపి నాయకులు ఇరు పార్టీలకు ఓట్లు సమానంగా వస్తాయని అంచనా వేశారు. కురిచేడు మండలంలో 2వేల నుంచి 3 వేల వరకూ మెజార్టీ వస్తుందని టిడిపి నాయకులు ధీమాతో ఉన్నారు. వైసిపి వారు ఇద్దరికి సమానంగా ఓట్లు వస్తాయని భావించారు. చివరకూ టిడిపికి 1,114 ఓట్లు మెజార్టీ వచ్చింది. దర్శి మండలంలో ఇరు పార్టీలు మెజార్టీపై ధీమాతో ఉన్నారు. దర్శి టౌన్‌లో ఇరు పార్టీల వారు తమ 2 వేల మెజార్టీ వస్తుందని భావించారు. అయితే టిడిపి 722 ఓట్ల మెజార్టీ వచ్చింది. దర్శి రూరల్‌లో ఇరు పార్టీల వారు తమకే 1000 పైగా మెజార్టీ వస్తుందని ఆశించారు. చివరకు వైసీపీకి 293 ఓట్ల మెజార్టీ వచ్చింది. దర్శి మండలం మొత్తం మొత్తం మీద టిడిపి 429 ఓట్లు మెజార్టీ దక్కింది. ముండ్లమూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి 3వేల మెజార్టీ వస్తుందని ఆ పార్టీ నాయకులు ధీమాతో ఉన్నారు. అయితే కేవలం 96 ఓట్లు మాత్రమే వచ్చాయి. టిడిపి ఓటమికి ముండ్లమూరు మండలమే కారణమని ఆ పార్టీ వర్గాలలో చర్చ జరుగుతుంది. తాళ్లూరు మండలంలో వైసిపి 4500 మెజార్టీ వస్తుందని అంచనాలు వేసుకున్నారు. అయితే 3,517 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్‌లో తమకే మెజార్టీ వస్తుందని ఇరు పార్టీల వారు అంచనా వేసుకున్నారు. టిడిపికి 141 ఓట్ల మెజార్టీ వచ్చింది. దర్శి నియోజకవర్గ ఎన్నికల పోలింగ్ కౌంటింగ్‌లో ఉత్కంఠ నెలకొంది. ఆఖరి రౌండ్ వరకూ ఎవరూ గెలుస్తారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. చివరకు వైసిపి అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి 2,456 ఓట్లతో విజయం సాధించారు. దర్శి నియోజకవర్గంలో ఓటర్ల నాడి ఇరు పార్టీలకు అంచనాలకు అందలేదు.

ఎమ్మెల్యే స్వామికి అభినందనలు

ప్రజాశక్తి-కొండపి

కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి భారీ మెజారిటీతో గెలుపొందాడు. అందులో భాగంగా కొండపి మండలానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తూర్పు నాయుడు పాలెంలో ఎమ్మెల్యే నివాసంలో కలిసి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో ఎఎంసి మాజీ ఛైర్మన్ జి.రామయ్య చౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు బి.యలమంద నాయుడు, తుల్లు నారాయణస్వామి, నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, జి.రామూర్తి నాయుడు, మాజీ ఎమ్మెల్యే గుండపనేని అచ్యుత్‌కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు బొద్దులూరి ప్రసన్న లక్ష్మి, టిడిపి యూత్ మండల అధ్యక్షుడు కాలేషా,బత్తుల శ్రీనివాసరావు, దామా మురళి, రావిపాటి బాలకృష్ణ, రాఘవ, చింతల వెంకటరావు, కొమ్మలపాటి లక్ష్మీనరుసు, చిన్నం వీరాస్వామి, రావిపాటి సుధాకర్, రావిపాటి వెంకటరావు, చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, బి.సోమయ్య, ఎస్. సుబ్బరామయ్య, రావెళ్ల రఘునాథ బాబు, మన్నెం వెంకటేశ్వర్లు, వసంతరావు, అబ్బిరెడ్డి, మారెడ్డి సుబ్బారెడ్డి, చెంచయ్య, కొండయ్య, కందిమళ్ల లక్ష్మీనారాయణఉన్నారు.

స్వామిని సన్మానిస్తున్న నాయకులు

పాకల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయ ఉపకార వేతనం (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డివిఎస్.ప్రసాద్ తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో నిర్వహించిన ఉపకార వేతన అర్హత పరీక్షలో పాఠశాలకు చెందిన కె.గాయత్రి ప్రియ, కె.ప్రణవ్ శ్రీగౌతమ్ ప్రతిభను చూపి జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైనట్లు తెలిపారు. ఆ విద్యార్థులకు ఏడాదికి రూ.12 వేల చొప్పున నాలుగు సంవత్సరాలు పాటు జాతీయ విద్యా మంత్రిత్వ శాఖ ద్వారా ఉపకార వేతనం అందజేయనున్నట్లు తెలిపారు. ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందనలు తెలిపారు. పాకల విద్యార్థులు మెరిట్ స్కాలర్‌షిప్‌కు ఎంపిక కావడం పట్ల ఛైర్మన్ ఇ.మాధవరావు, గ్రామస్తులు,పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

గాయత్రిప్రియ

ప్రణవ్‌శ్రీ గౌతమ్

విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-దర్శి

విద్యార్థుల్లో మేథోశక్తి పెంపొందించేందుకు వేసవిజ్ఞాన శిబిరాల తోడ్పతాయని సంఘ సేవకుడు జివి.రత్నం తెలిపారు. దర్శి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సభ గ్రంథాలయ పాలకురాలు వట్టెం విజయకుమారి అధ్యక్షతన గురువారం నిర వహించారు. ఈసందర్భంగా జివి.రత్నం మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తు నిర్మాతలని తెలిపారు. విద్యార్థులు వేసవి సెలవుల్లో విజ్ఞాన శిబిరాలకు రావడం ఎంతో సంతోషంగాఉందన్నారు. విద్యార్థులు వేసవి విజ్ఞాన శిబిరం రావడం వల్ల విజ్ఞానం పెరుగుతుందన్నారు.యుటిఎఫ్ సీనియర్ నాయకుడు సహజ కవి, అట్లూరి రామారావు మాట్లాడుతూ విద్య ఎక్కువగా స్త్రీలకు అవసరమన్నారు. స్త్రీలకు విద్య నేర్పించినప్పుడే సమాజంలో గుర్తింపు వస్తుందన్నారు. దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. యుటిఎఫ్ మండల నాయకులు మినిగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ సమాజం పట్ల ప్రేమ, అనురాగం, వాత్సల్యం,సమ సమాజ నిర్మాణం కోసం విద్య చాలా అవసరమన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు జూపల్లి కోటేశ్వరరావు, జివి.రత్నం, అట్లూరి రామారావును సన్మానించారు. అదేవిధంగా గంగాధర సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ రకాల ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు అట్లూరి సుష్మా నందు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. అనంతరం 6వ తరగతి విద్యార్థిని బండారు అలేఖ్య చేసిన నత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి, ఆదిలక్ష్మి, కోటయ్య, చెంచులింగం, గోపి, భూషణం పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న దాత అట్లూరి రామారావు

కొండపి: ప్రతి విద్యార్థి కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎపిఎం రాజ్యలక్ష్మి సూచించారు. వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు సభ స్థానిక గ్రంథాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలలకు సెలవు దినాలలో గ్రంథాలయానికి వచ్చి విలువైన పుస్తకాలు చదువుకోవాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

బ్రహ్మోత్సవాలపై సమీక్ష

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండ లోని శ్రీవరాహలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలపై గురువారం సమీక్ష నిర్వహించారు. ఈనెల 16 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అందులో భాగంగా ఆలయ కమిటీ ఛైర్మన్ పామర్తి మాధవరావు, ఇఒ పి.కష్టవేణి, తహశీల్దారు భవానీ శంకర్, ఎంపిడిఒ నగేష్‌కుమారి, ఎస్ఐ టి.శ్రీరామ్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం, రథోత్సవం సందర్భంగా పోలీసులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. అనంతరం గ్రామంలో రథం తిరిగే ప్రదేశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహ చార్యులు , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-దర్శి

వసతి గృహాల్లో చేరేందుకు ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని దర్శి ఎఎస్‌డబ్ల్యుఒ ఎస్‌కె.రజియాబేగం కోరారు. జిల్లా సాంఘిక సంక్షేమశాఖ దర్శి కార్యాలయం పరిధిలో 11 ఎస్‌సి వసతి గృహాలు ఉన్నట్లు ఆమె తెలిపారు. అందులో బాలురు 7, బాలికలకు 2 వసతి గృహాలు ఉన్నట్లు ఆమె తెలిపారు. 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ చదివే విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోచ్చునని ఆమె తెలిపారు. ఇంటర్ మొదటి, రెండో సంవత్సరాలలో చేరే విద్యార్థులు పోస్ట్‌మెట్రిక్ వసతి గృహంలో అడ్మిషన్లు పొందవచ్చునన్నారు. దర్శి, పొదిలి, దొనకొండ, కురిచేడు, మార్కెళ్ళ, తాళ్ళూరు వసతి గృహాల్లో చేరే విద్యార్థులు అడ్మిషన్ల కోసం ఆయా వసతి గృహం సంక్షేమ అధికారిని సంప్రదించాలన్నారు. వసతి గృహాల్లో ఉండి చదివిన విద్యార్థులు పరీక్షల్లో 89 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

రేషన్ డీలర్ రాజీనామా

ప్రజాశక్తి -వెలిగండ్ల

మండల పరిధిలోని బొల్లవరం పంచాయితీ పరిధిలోని నన్ను సమానబపురం 17వ నంబరు రేషన్ షాపు డీలర్ చిలకల నారాయణరెడ్డి రాజీనామా చేశాడు. తహశీల్దారు దానియేలుకు గురువారం తన రాజీనామా పత్రాన్ని అందించారు. తన వ్యక్తిగత కారణాలు మరియు ఆరోగ్య స్థితిని దష్టిలో ఉంచుకొని తాను డీలర్ పదవికి రాజీనామా చేసినట్లు నారాయణరెడ్డి తెలిపారు.

ఫీల్డ్ అసిస్టెంట్ రాజీనామా

ప్రజాశక్తి-కొండపి

ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న కొండపి గ్రామ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ కొర్నేలు రాజీనామా చేశారు. ఎపిఒ మహాలక్ష్మికి గురువారం రాజీనామా పత్రం అందజేశారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రానికి కొత్తపాలెం, పెట్లూరు, వర్గినేనిపాలెం, జగ్గరాజుపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1,101 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 1,048 బేళ్ళ అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 52 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.330, అత్యల్ప ధర రూ.205, సరాసరి ధర రూ.288.05 పైసలు పలికినట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు.

అధ్వానంగా ఆర్‌అండ్‌బీ రహదారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నియోజకవర్గ కేంద్రం నుంచి మండల కేంద్రాలకు, గ్రామాలకు వెళ్లే ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్ రోడ్లకు మరమ్మతులు లేక అడుగు లోతు గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. గుంతల రోడ్లపై తిరిగి తరచూ వాహనాలు రిపేర్లకు వస్తున్నాయని వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. యర్రగొండపాలెం నుంచి త్రిపురాంతకం మండల కేంద్రానికి వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డుపై 1వ కిమీ, 7 కిమీ వద్ద గుంతలు ఏర్పడి వాహన చోదకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. యర్రగొండపాలెం జాతీయ రహదారి నుంచి గంగాపాలెం పంచాయతీ రాజ్ రోడ్డు రూ.3.60 కోట్లతో 2018 డిసెంబరులో టెండర్లు జరిగి బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి అయింది. కంట్రాక్టరుకు బిల్లులు చెల్లించకపోవడంతో ఇదే రోడ్డుపై ఐదు చోట్ల కల్వర్టుల నిర్మాణం, నరసాయపాలెం, గంగాపాలెం గ్రామాల ముంగిట నిర్మాణం చేపట్టాల్సిన సీసీ రోడ్డు పెండింగ్‌లో ఉంది. దీంతో ఈ రోడ్డుపై ఆటోలు నడపాలన్నా ఆటో డ్రైవర్లు ఇబ్బందులకు గురవుతున్నారు. బోయలపల్లి నుంచి అమానిగుడిపాడు పంచాయతీరాజ్ రోడ్డు 6 కి.మీ గ్రావెల్

అధ్వానంగా ఉన్న రహదారి

రోడ్డుపై గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని వాహన చోదకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్ళుగా రోడ్లకు మర్మతులు జరగకపోవడంతో ఆర్‌అండ్‌బీ రోడ్లపై అడుగు లోతు గుంతలు ఏర్పడి వర్షం కురిసిన రోజు ఆ గుంతల రోడ్లపై వాహనాలు నడపాలంటే వాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా మండల కేంద్రం నుంచి అన్ని లింక్ రోడ్లకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సంబరాలు చేసుకుంటున్న కార్యకర్తలు

కందుల గెలుపుతో కార్యకర్తల సంబరాలు

ప్రజాశక్తి-పొదిలి

ఎమ్మెల్యేగా కందుల నారాయణరెడ్డి గెలవడంతో స్థానిక నాయకులు సంబరాలు నిర్వహించారు. వివిధ సంఘాల నాయకులు టిడిపి శ్రేణులు కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంచారు. మార్కాపురం నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిచిన సందర్భంగా కందుల నారాయణరెడ్డిని కలవడానికి కార్యకర్తలు పోటీపడ్డారు. న్యాయవాది ఎస్‌ఎం బాషా, మాజీ ఎంపిటిసి సయ్యద్ ఇమాంసాహెబ్, పెద్దఎత్తున నాయకులు కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంచారు.

కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబుతో శ్రీరామ్ శ్రీనివాసులు

చంద్రబాబును కలిసిన శ్రీరామ్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

మండలంలోని నల్లమడుగుల గ్రామానికి చెందిన మండల స్థాయి టిడిపి నాయకుడు శ్రీరామ్ శ్రీనివాసులు కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును గురువారం కలిశారు. ఉండవల్లిలోని చంద్రబాబునాయుడు నివాసానికి వెళ్లి ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ను కలిసి ఆయనకు కూడా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

అశోక్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్‌పిటిసి తదితరులు

ఎమ్మెల్యే ముత్తుములకు శుభాకాంక్షల వెల్లువ

ప్రజాశక్తి-గిద్దలూరు: గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ముత్తుముల అశోక్‌రెడ్డి టీడీపీ తరపున గెలుపొందడంతో కార్యకర్తలు, నాయకులు గురువారం ఆయనను ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలుపుతూ గజమాల, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బుడతా మధుసూదన్ యాదవ్, బీసీ సంఘాల నాయకులు కెవిఎస్ కొండయ్య, కుసుమాల మహానంది యాదవ్, సోషల్ మీడియా యాక్టివిస్ట్ దేశబోయిన వెంకటరాజు యాదవ్, చీతిరాల రవీంద్రకుమార్ పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

తలారి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న తహశీల్దార్ సాహిదా (ఇన్‌సెట్‌లో) ఈసా బాలకృష్ణ

విఆర్‌ఎ మృతికి తహశీల్దారు సంతాపం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని తువ్వపాడు పంచాయతీలో వీఆర్‌ఏగా పని చేస్తున్న ఈసా బాలకృష్ణ(34) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. బాలకృష్ణ స్వగ్రామం మండలంలోని గొట్టగట్టు పంచాయతీ నాయుడుపేట గ్రామం. విషయం తెలుసుకున్న తహశీల్దార్ సాజిదా... విఆర్‌ఎ బాలకృష్ణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబానికి సంతాపం తెలియజేశారు. అనంతరం తహశీల్దార్ సాజిదా మట్టి ఖర్చుల కోసం రూ.10 వేల రూపాయలు బాలకృష్ణ భార్య కొండమ్మకు అందజేశారు. వీరితో పాటు నాగరాజు కుంట వీఆర్‌ఓ, విఓల సంఘం డివిజన్ నాయకులు కూకట్లపల్లి జానయ్య, తువ్వపాడు విఆర్‌ఓ బాబాజీ, మండల విఆర్‌ఏలు, సర్పంచ్ పెరికే సుఖదేవ్, టిడిపి నాయకులు పరిటాల సుబ్బయ్య, పి సంతోష్‌లు పాల్గొని నివాళులర్పించారు.

పొదిలి డిపోను సందర్శించిన ఆర్‌ఎం

ప్రజాశక్తి-పొదిలి

సాధారణ తనిఖీలో భాగంగా గురువారం స్థానిక ఆర్టీసీ డిపోను ప్రకాశం రిజినల్ మేనేజర్ సుధాకర్‌బాబు తనిఖీ చేశారు. పొదిలి ఆర్‌టిసి బస్టాండ్ నుంచి నూతనంగా రెండు సూపర్ లగ్జరీ సర్వీసులను హైదరాబాద్‌కు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. సిబ్బంది సమస్యలు తెలుసుకోవడం, లోపాలు ఏవైనా ఉంటే చక్కదిద్దే ప్రయత్నం చేసినట్లు ఆయన తెలిపారు. మహిళా కండెక్టర్ల రెస్ట్ రూమ్ సరిగా లేదని ఫిర్యాదు అందిందని, దానిని సరి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆర్‌ఎం కార్యాలయానికి సంబంధించి వివిధ విభాగాలకు సంబంధించిన సిబ్బంది, పొదిలి డిపో మేనేజర్ జె సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

డిపోను తనిఖీ చేస్తున్న ఆర్‌ఎం సుధాకర్‌బాబు

40 మంది వికలాంగులకు అన్నదానం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రవాస భారతీయుడు, సాఫ్ట్‌వేర్ కంపెనీ సంస్థల అధినేత నోయిల్, స్వర్ణ దంపతుల కుమారుడు కెఎ రాజు పుట్టినరోజు సందర్భంగా సూర్యశ్రీ దివ్యాంగుల ఛారిటబుల్ ట్రస్టులో నివసిస్తున్న 40 మంది వికలాంగులకు, సిబ్బందికి గురువారం మూడు పూటలా విందు భోజనంతో అన్నదానం చేశారు. వికలాంగులతో కేక్ కట్ చేయించారు. వారికి ట్రస్ట్ నిర్వాహకులు షేక్ సర్దార్‌బాషా, సయ్యద్ షహనాజ్ ధన్యవాదాలు తెలిపారు.

వికలాంగులతో కేక్ కట్ చేయిస్తున్న దృశ్యం

ఉత్సాహ భరితం.. విజ్ఞానదాయకం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరం కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలు ఉత్సాహ భరితం.. విజ్ఞానదాయకంగా జరిగాయి. విద్యార్థులకు పుస్తకాల ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులకు పలు రకాల పుస్తకాలపై అవగాహన కల్పించడంతో పాటు డ్రాయింగ్ పోటీలు, వ్యాసరచన, కుర్చీ ఆటతో పాటు పాటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఆయా పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో గ్రంథాలయంలో సందడి చేశారు. దీంతో గ్రంథాలయంలో పండగ వాతావరణం కనిపించింది. గ్రంథాలయం అంటే దినపత్రికలు, పుస్తకాలు చదవడమే కాదు విద్యార్థులు, చిన్నారులకు ఆట పాటలు కూడా నిర్వహించి క్రీడల్లో కూడా ప్రోత్సహిస్తున్నారు. దీంతో విద్యార్థులు ఉత్సాహంగా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న ఆటల పోటీల్లో పాల్గొంటూ ప్రతిభను కనబరుస్తున్నారు. ఈ కార్యక్రమాలు గ్రంథపాలకురాలు కటికల ఝాన్సీ ఆధ్వర్యంలో నిర్వహించగా వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణా శిబిరానికి హాజరైన విద్యార్థులు

పశువైద్యశాలలో తనిఖీ

ప్రజాశక్తి-కొనకనమిట్ల

స్థానిక వైద్యశాలను జిల్లా జాయింట్ డైరెక్టర్ బేబీ రాణి తనిఖీ చేశారు. చిటిక వ్యాధి నివారణ టీకాలు వేసే కార్యక్రమంలో పాల్గొని గొర్రెల పెంపకదారులకు ఈ సీజన్లో వచ్చు వ్యాధులు వాటికి తీసుకోవలసిన ముందు జాగ్రత్తలు గురించి వివరించారు. పశుగ్రాస క్షేత్రాలను సందర్శించారు. గడ్డి జొన్న విత్తనాల కోసం ఇండెంట్ పెట్టామని, త్వరలో పంపిణీ చేస్తామని తెలియజేశారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పశు వైద్యశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణను ప్రతి పౌరుడు బాధ్యతగా గుర్తించకపోతే మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ అమూల్య, పశువైద్య సహాయకులు పూర్ణచంద్రరావు, సిబ్బంది నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల పశువైద్యశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న పశుసంవర్ధక శాఖ జెడి బేబీరాణి

శ్రీశైలం ఎమ్మెల్యే 'బుడ్డా'కు సన్మానం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

శ్రీశైలం టిడిపి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిని పెద్దదోర్నాల పట్టణంలోని నటరాజ్ సెంటర్‌లో గురువారం టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు నుంచి ఆయన శ్రీశైలం వెళుతుండగా మార్గమధ్యంలో దోర్నాల పట్టణంలో టిడిపి నాయకులు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు భట్టు సుధాకర్‌రెడ్డి, పండు, ఇస్మాయిల్, బాషా, శేషాద్రి, నాగేంద్రబాబు, శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బుడ్డాతో టిడిపి నాయకులు

విత్తన ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి

యర్రగొండపాలెం ఏడీఏ నీరజ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఖరీఫ్ సీజన్‌లో రైతులు విత్తనాలు ఎంపిక చేసుకోవటంలో తగు జాగ్రత్తలు పాటించాలని యర్రగొండపాలెం వ్యవసాయ సహాయ సంచాలకులు కె నీరజ సూచించారు. గురువారం ఆమె మాట్లాడుతూ లూజుగా ఉన్న సంచుల్లోని విత్తనాలను రైతులు కొనుగోలు చేయవద్దని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని తెలిపారు. ప్యాక్ చేసిన, లేబుల్ వేసిన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. గడువు ముగిసినవి ఉపయోగించరాదని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత తీసుకున్న రసీదు మీద విత్తన కంపెనీ పేరు, విత్తనం రకం, బ్యాచ్ నెంబరు, ధర వివరాలను సరిచూసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్లపై తయారీ తేదీ, పత్తి విత్తనాలు అయితే జిఇఏసీ నెంబరు చూసుకోవాలన్నారు. పక్క జిల్లాలు, రాష్ట్రాల నుంచి తీసుకువచ్చి నకిలీ విత్తనాలు విడిగా అమ్మితే వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. విత్తనాలు తక్కువ ధరకు వస్తున్నాయని కొనుగోలు చేసి నష్టపోవద్దన్నారు. వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని చెప్పారు. దళారులను నమ్మి మోసపోవద్దని ఆమె రైతులకు సూచించారు.

దివ్యాంగులను సర్వే చేస్తున్న అధికారులు

ఇంటింటా సర్వే

ప్రజాశక్తి - పంగులూరు

0 నుండి 18ఏళ్లలోపు దివ్యాంగులైన బాల, బాలికలను ఇంటికే పరిమితం కాకుండా వారిని శారీరకంగా, మానసికంగా ఎదిగేలా కృషి చేయటం కోసం సర్వే చేస్తున్నట్లు ఎంఇఒ జి వీరాంజనేయులు తెలిపారు. సమగ్ర శిక్ష ప్రత్యేకగా ఇంటింటా సర్వే చేసి దివ్యాంగులను గుర్తించి వారి బంగారు భవిష్యత్తు కోసం ప్రతి మండలంలో ఒక భవిత కేంద్రం ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో దివ్యాంగులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారని చెప్పారు. శిక్షణ తరువాత ఇతరులపై ఆధార పడకుండా తనంతట తానే వారి అవసరాలు తీర్చుకొలిగేటట్లు చేయటం కోసం విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో భాగంగా స్థానిక ఎస్సీ కాలనీలోని ఐదేళ్ల దివ్యాంగ బాలుడైన నివాస్ నితివి అనే బాలుడిని గుర్తించి వారి తల్లిదండ్రులకు సమగ్ర శిక్ష అందిస్తున్న ప్రయోజనాలను, ప్రభుత్వ నుండి వివిధ రకాలైన అలవెన్సులు, వివిధ రకాల ఉచిత ఉపకరణాలు, ఉచిత టిఎల్ఎం కిట్స్ మొదలైన వాటిని ఉపయోగించుకొని వారి న్యూనత భావాన్ని పోగొట్టి చైతన్యాన్ని తీసుకురావాలని కోరారు. ఈ సర్వేను మే 1 నుండి జూన్ 9వరకు సమగ్ర శిక్ష నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇప్పటికి 21మందిని గుర్తించినట్లు తెలిపారు. ఈ సేవలను దివ్యాంగులులైన పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐఈఆర్టీలు పి యోహన్, టి అరుణ పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న విజయభాస్కరరెడ్డి

విద్యార్థులకు బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి - సంతమాగులూరు

స్థానిక గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరాలు ముగింపు సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు గ్రంథ పాలకుడు బాదం విజయభాస్కరరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు నిఘంటువులు గురువారం అందజేశారు. ఈ శిబిరాల పట్ల గ్రామ పెద్దలు గడ్డం సత్యనారాయణరెడ్డి అభినందనలు తెలిపినట్లు ఆయన తెలిపారు.

నిజాంపట్నం : విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకుంటే ఎంతో ప్రయోజనం చేకూరుతుందని గ్రంథాలయ అధికారిణి ఎన్ విజయలక్ష్మి తెలిపారు. వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల్లో భాగంగా గురువారం స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు ఖోఖో, రన్నింగ్, మ్యూజికల్ చైర్స్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. విద్యార్థులు చదువు, ఆటలతో పాటు విజ్ఞాన నైపుణ్యాన్ని పెంచుకోవాలని చెప్పారు. పాఠశాలకు వేసవి సెలవులు రావడంతో విద్యార్థులు ఇంట్లో ఖాళీగా ఉండ కుండా వారిని తల్లి, దండ్రులు గ్రంథాలయాలకు తప్పక పంపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు కొల్లిపర శ్రీనివాసరావు, షేక్ తాజుద్దీన్ పాల్గొన్నారు.

అద్దంకి : స్థానిక శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో గత నెల 15 నుండి ఈ నెల 6వరకు 23 రోజులపాటు బాల, బాలికలకు వివిధ రకాల విజ్ఞాన సముపార్జనకై శిక్షణ నిర్వహించినట్లు గ్రంథ పాలకుడు సిహెచ్ సుగుణరావు తెలిపారు. తరగతులకు 32మంది పిల్లలు హాజరయ్యారు. స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం, గణితంలో సులభ పద్ధతుల పోటీ నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, నూతన గ్రంథాలయ నిర్మాణ పోరాట కార్యకర్త మన్నం త్రిమూర్తులు, రిటైర్డ్ ఆర్జెడి యు దేవపాలన, చప్పిడి వీరయ్య, గాడేపల్లి దివాకరదత్తు, సందిరెడ్డి శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ, జ్యోతి రమేష్, సంక బాబు, వీర్రాజు, కత్తి బాలకోటయ్య పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

- హత్యే అంటున్న తాండా వాసులుద
- పోలిసుల విచారణలో వెల్లడికానున్న నిజాలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన స్థానిక పెద్ద మార్కెట్ సమీపంలో తండాకు వెళ్లే దారిలో గురువారం వెలుగు చూసింది. పోలీసులు, స్థానికులు చెబుతున్న ప్రకారం మార్టూరు శ్రీ విగ్నేశ్వర కూరగాయల మార్కెట్ సమీపంలోని తండాలో నివా సం ఉంటున్న మూడావత్ బాల నాయక్ (60) వ్యవసాయ పనులు చేసుకుంటూ వైసిపి సానుభూతి పరుడిగా ఉన్నాడు. ఈ క్రమంలో పెద్ద మార్కెట్ సమీపంలో రోడ్డు ప్రక్కన బాలనాయక్ మృతి చెంది పడి ఉండటాన్ని అటుగా ట్రాక్టర్లో వెళుతున్న పంచాయతీ పారిశుద్ధ కార్మికులు గుర్తించి విషయాన్ని తండా వాసులకు తెలిపారు. దీంతో పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్న తండా కాలనీ వాసులు మృతి చెంది పడి ఉన్న బాలనాయక్‌ను చూసి బోరున విలపించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి గెలుపు కోసం కృషి చేయడం వల్లే కక్ష్యతో బాలనాయక్‌ను హత్య చేసి అక్కడ పడ వేసి ఉంటారని మృతుడి బంధువులు, తండాకు చెందిన వైసిపి నాయకులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ షేక్ మహమ్మద్ బాషా ఘటన స్థలాన్ని పరిశీలించారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అర్బన్ సిఐ ఎస్వి రాజశేఖరరెడ్డి తెలిపారు.

మృతదేహాన్ని పరిశీలిస్తున్న సిఐ రాజశేఖరరెడ్డి

గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి

గోనసపూడి గ్రామ సభల్లో విక్రమ నారాయణరావు హామీ

ప్రజాశక్తి - ఇంకొల్లు

చినగంజాం మండలం గోనపూడి గ్రామంలో యువ పారిశ్రామికవేత్త, టిడిపి యువ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి విక్రమ నారాయణరావు ఆధ్వర్యంలో గ్రామసభ గురువారం నిర్వహించారు. గ్రామంలోని వివిధ సమస్యలపై పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. గ్రామంతో పాటు అంబేద్కర్ కాలనీలోని సమస్యలపై ప్రజలు విన్నవించారని అన్నారు. మురుగునీటి పారుదల, తాగునీరు, రోడ్లు, గ్రామంలోని సప్ట సమస్య, అంబేద్కర్ కాలనీ వాసుల ఇళ్ల స్థలాల సమస్యను గ్రామస్తులు ప్రస్తావించారు. వివిధ గ్రామాల్లోని బూతుల వారి చూసుకుంటే గొనసపూడి గ్రామంలోని బూతులో అత్యధిక మెజార్టీ 515 ఓట్లు కనీవినీ ఎరుగని రీతిలో గ్రామస్తులు చేకూర్చారని అన్నారు. మండలంలో అత్యధిక మెజార్టీ 5వేలపైచిలుకు ఓట్లు అందించినందుకు ప్రజలకు ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు తరుపున ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో టిడిపికి అత్యధిక మెజార్టీ చేకూర్చినందుకు కృషిచేసిన టిడిపి నాయకులు పోదా వీరయ్యచౌదరి, మాజీ సర్పంచ్ బత్తుల శ్రీనివాసరావు, టిడిపి వాణిజ్య విభాగం నాయకులు కొండ్రగుంట శ్రీహరి బాబు, వంకయలపాటి అంజిబాబు, పరిటాల అంజిబాబు గణేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకులను నాయకులు కత్తిరించి విక్రమ్ నారాయణకు తినిపించారు. అనంతరం బాణసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు.

సభలో కేకులు కట్ చేస్తున్న విక్రమ్ నారాయణరావు

అంబేద్కర్ వాసుల ప్రత్యేక విన్నపం

గొనసపూడి గ్రామ అంబేద్కర్ కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. కాలనీ ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. రిజర్వేషన్ పద్ధతి ప్రకారం 20ఏళ్లకు ఒకసారి వచ్చే అధికారం తమకు అవసరం లేదని, తమ కాలనీని స్వతంత్ర పంచాయతీగా చేస్తే తమ పనులు తామే చేసుకుంటామని కోరారు. తమ అభిప్రాయాన్ని ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావుకు, టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌కు, అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

11న మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఈనెల 11న మంగళవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సమావేశ హాలు నందు ఎంపీపీ ఎనుబర్ల యలమంద అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడిఒ జి కాశయ్య తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, విద్య, త్రాగునీరు, సాగునీరు, పశు వైద్యం, ప్రజారోగ్యం, విద్యుత్, ఉపాధి హామీ, వెలుగు, గృహ నిర్మాణం, అంగన్వాడి, నిత్యావసర సరుకుల పంపిణీ, రెవిన్యూ, రోడ్డు రవాణా తదితర శాఖల అభివృద్ధిపై సమీక్ష సమావేశం జరుగుతుందని అన్నారు. సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, హాజరు కావాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర నివేదికలను సమావేశానికి ముందుగా అందజేయాలని ఎంపీడీఒ కోరారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

ప్రజాశక్తి - పంగులూరు

పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని ఎపిఒ కె సంతోషం అన్నారు. పర్యావరణ దినోత్సవ సందర్భంగా బుధ, గురువారాల్లో పంగులూరు, చందలూరు, అలవలపాడు గ్రామాల్లోని అమృత సరోవరం (చెరువులు) ప్రాంతాల్లో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణం బాగుంటే సకాలంలో వర్షాలు పడి పంటలు బాగా పండుతాయని అన్నారు. ప్రజల ఆరోగ్యాలు బాగుంటాయని అన్నారు. మంచి గాలి వీచి ప్రాణవాయువు ప్రజలకు అందుతుందని అన్నారు. తద్వారా కొన్ని రకాల వ్యాధులను తరిమి వేయవచ్చని అన్నారు. పర్యావరణాన్ని కాపాడటం వలన వర్షాలు కురిసి, తాగునీటికి, సాగునీటికి ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. అన్ని రకాల జీవులు సంతోషంగా ఉంటాయని అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లను పెంచాలని కోరారు. ప్రభుత్వం మొక్కలు నాటేందుకు సహకరిస్తుందని చెప్పారు. ఉపాధి కూలీల ద్వారా గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇంతకుముందు తీసుకుందని చెప్పారు. కార్యక్రమంలో చందలూరు టెక్నికల్ అసిస్టెంట్ సుమలత, ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్, అలవలపాడు టెక్నికల్ అసిస్టెంట్ సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ కిషోర్ పాల్గొన్నారు.

చీరాల ప్రజలతోనే ఉంటా..

ప్రజాశక్తి - చీరాల

కరణం వెంకటేష్

రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమని, నియోజవర్గ ప్రజల తీర్పును గౌరవిస్తున్నానని, అయితే గత ఐదేళ్లుగా నియోజకవర్గ ప్రజలు తనకు వెన్నంటే ఉంటూ తన గెలుపు కృషి చేసిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల కు వైసీపీ ఎంఎల్ఎ అభ్యర్థి కరణం వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలను ఉద్దేశించి ఆయన గురువారం మాట్లాడుతూ సోషల్ మీడియాలో వీడియో విడుదల చేశారు. తాను చీరాల్లోనే ఉంటానని, నియోజకవర్గంలో తిరిగి ప్రజలందరి మన్నలతో మళ్లీ పోటీ చేస్తానని అన్నారు. రాజకీయంగా తన వెంట ఉంటూ తన గెలుపు కృషి కోసం ప్రయత్నించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కొన్ని పరిస్థితుల రీత్యా తాను కొంత ఇబ్బంది పడినప్పటికీ వాస్తవ పరిస్థితులు విశ్లేషించి, లోపాలను గుర్తించి, చీరాల ప్రజలతోనే ఉంటానని అన్నారు. తన కాలుకు మరోసారి ఆపరేషన్ చేయాలనీ వైద్యులు సూచించారని తెలిపారు. ఈ నేపథ్యంలో శస్త్ర చికిత్స, వైద్య పరీక్షల నిమిత్తం హైదరాబాద్ వెళుతున్నానని తెలిపారు. అక్కడ పరిస్థితిని బట్టి మరల తిరిగి వస్తానని అన్నారు. 2024 జరిగిన ఎన్నికల్లో ఎంఎల్ఎగా గెలుపొందిన ఎంఎం కొండయ్యకు, ఎంపీ కృష్ణ ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

టిప్పర్ ఢీకొని మెకానిక్‌కు గాయాలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

గుంటూరు కొండా వెంకటప్పయ్య కాలనికి చెందిన షేక్ యాసిన్ షరీఫ్ బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. వ్యక్తి గత పనుల మీద బైకుపై ఒంగోలు వెళుతున్నాడు. ఈ క్రమంలో ఎదురుగా వచ్చిన టిప్పర్ లారీ యాసిన్ బైకును డేగరమూడి చెక్‌పోస్టు సమీపంలో డీ కోట్టింది. ప్రమాదం లో తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రుడిని ముందుగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం గుంటూరు సర్వజన సమగ్ర వైద్యశాలకు తరలించారు.

ప్రమాదంలో గాయపడిన మహిళ

ప్రజాశక్తి - అద్దంకి

ఆటో అదుపుతప్పి రోడ్డు ప్రక్కనున్న ఇనుప గ్రిల్స్ ఢీకొన్న ఘట నలో మహిళకు తీవ్ర గాయాలై న ఘటన గురువారం పట్టణంలోని రామ్ నగర్ సమీపంలో జరిగింది. మండలంలోని కలవకూరు గ్రామానికి చెందిన కుంచాల శ్రీను, రమణ దంపతులు తమ సొంత ఆటో తీసుకొని ఉలవపాడు ఉండి మామిడి కాయలు కొనుగోలు చేసుకుని గ్రామానికి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలిం చారు. పోలీసులు ఘటనా స్థానాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

గురుకుల పాఠశాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - నిజాంపట్నం

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మహాత్మ జ్యోతి బాపూలే ఆరు బీసీ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 6 నుండి 9 తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వై నాగమల్లేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజాంపట్నం బీసీ (బాలురు) పాఠశాల్లో 6, 7 తరగతులకు స్టేట్ సిలబస్, 8, 9 తరగతులకు సీబీఎస్ఈ సిలబస్, మిగిలిన నక్షత్ర నగర్ (బాలికలు), సత్తెనపల్లి (బాలికలు), నరసరావుపేట (బాలికలు), గురజాల (బాలికలు), వినుకొండ (బాలురు) గురుకుల పాఠశాలల్లో స్టేట్ సిలబస్ ఇంగ్లీష్ మీడియంలో 6 నుండి 9 తరగతుల్లో మిగిలిన ఖాళీలకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు దారుల వార్షిక ఆదాయం రూ.1లక్షకు మించరాదని చెప్పారు. ఈ నెల 15లోపు https://mjpapbcwreis.apcfss.in లో వెబ్ సైట్లో రూ.100 చెల్లించి పాస్ ఫోటో, ఆధార్‌తో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. 20న మధ్యాహ్నం 3నుండి 5.30వరకు పరీక్ష ఉంటుందని అన్నారు.

ఎంపీలతో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

అందరూ కలిసికట్టుగా పనిచేయండి

ఎంపీల భేటీలో చంద్రబాబు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎమ్మెల్యేలు, ఎంపిలు అందరూ కలసి కట్టుగా పనిచేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఉండవల్లిలోని తన నివాసంలో అందుబాటులో ఉన్న ఎంపిలతో ఆయన గురువారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ పనిచేయాలని, రాష్ట్ర ప్రజల వాణిని పార్లమెంట్‌లో వినిపించాలని పార్లమెంట్ సభ్యులకు సూచించారు. చంద్రబాబు' మారరు అనే అపవాదు ఉందని, మారి చంద్రబాబును చూస్తారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై బ్యూరోక్రాట్స్ పాలన ఉండదని, పరిపాలనలో మార్పు చూపిస్తామన్నారు. తన కోసం ఐదేళ్లు నేతలు, కార్యకర్తలు ప్రాణాలిచ్చారని, వారి సంక్షేమం కోసం పాటు పడతామన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం నుంచి అధిక నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు. పార్లమెంట్ సభ్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సూచించారు. ఎన్డీయే కూటమిలో రాష్ట్రం నుంచి ఐదు మంత్రి పదవులు వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. అనుభవం ఉన్న ఎంపిలకు వాటిని కేటాయిస్తామన్నారు. ఎంపిల భేటీలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కె.అచ్చెన్నాయుడు, నెల్లూరు ఎంపి నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, బాపట్ల ఎంపి టి.కృష్ణ ప్రసాద్, గుంటూరు ఎంపి పెమ్మసాని చంద్రశేఖర్, పలువురు ఎంపిలు పాల్గొన్నారు.

ఇంత అసంతృప్తి ఉందని గుర్తించలేకపోయాం..

బాపట్ల మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి

ప్రజాశక్తి-బాపట్ల

మాట్లాడుతున్న కోన రఘుపతి

ప్రజల్లో ఇంత అసంతృప్తి ఉందని గుర్తించలేకపోయామని బాపట్ల మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీకి ఇంత నష్టం ఎందుకు వచ్చిందో అర్థం కావడం లేదన్నారు. జగన్‌ను ఈ స్థాయిలో ప్రజలు విస్మరించటం వెనుక అసలు విషయం అర్థం కావటం లేదన్నారు. ఈ స్థాయి ఫలితాలు వస్తాయని ఎవరూ ఊహించలేదని పేర్కొన్నారు. ఏం తప్పు చేశామని ఇంతగా ప్రజలు వ్యతిరేకించారో అర్థం కావడం లేదన్నారు. అందరూ చదువుకుని అభివద్ధి చెందాలని ఆకాంక్షించి.. అమ్మ ఒడి వంటి పథకాలను ప్రతి ఒక్కరికీ అందజేశారన్నారు. బాపట్ల విషయానికి వస్తే ఎంతగానో అభివద్ధి చేశామని, ప్రజలు దాన్ని గుర్తించలేకపోయారని చెప్పారు. బాపట్ల జిల్లా ఏర్పాటుకు ఎంతగానో కషి చేశానని, అదీ తప్పేనా.? అని ప్రశ్నించారు. ఓటు వేసే సమయంలో ఇదంతా ఎందుకు గుర్తుకు రాలేదన్నారు. నియోజకవర్గంలో ప్రజలైతే వైసీపీకి ఓట్లు వేశామంటున్నారని, ఆ ఓట్లన్నీ ఏమైపోయాయో.. అంతుచిక్కడం లేదన్నారు. బాపట్లలో తనకు తెలియకుండా ప్రజలకు ఏదైనా తప్పు చేస్తే క్షమించాలని కోన రఘుపతి ప్రజలను కోరారు.

జిల్లాలోని సమస్యాత్మక ప్రాంతాల్లో

కొనసాగుతున్న పోలీస్ పికెట్లు

ప్రజాశక్తి-బాపట్ల, కర్లపాలెం

ఎన్నికల కౌంటింగ్ అనంతరం జిల్లాలో శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తుగా నిలువరించాలనే ముఖ్య ఉద్దేశంతో ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.హజరత్ బాబు ఆధ్వర్యంలో కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తనందాయపాలెం, ఏట్రవారి పాలెం గ్రామాలలో, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈతేరు, తూర్పు పిన్నిబోయినవారిపాలెం, వెస్ట్ పిన్నిబోయినవారి పాలెం గ్రామాలలో ఇన్స్పెక్టర్ వై.శ్రీహరి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, బి.ఎస్.ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. సమస్యాత్మక ప్రాంతాలలో పోలీస్ పికెట్స్ నిర్వహిస్తున్నారు. ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసినప్పటికీ సమస్యాత్మక ప్రాంతాలు, గ్రామాలపై నిఘా కొనసాగిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆ

ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న పోలీసు బలగాలు

ప్రాంతాలలో స్థానిక పోలీసులు, బి.ఎస్.ఎఫ్ బలగాలతో పికెట్స్ ఏర్పాటు చేశామన్నారు. ఈ రోజు బాపట్ల సబ్ డివిజన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎవరైనా ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలకు పాల్పడిన, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా వ్యవహరిస్తున్నా, ఘర్షణలకు పాల్పడిన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని, పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ కోరారు.

బాపట్ల లోక్‌సభ టిడిపి అభ్యర్థికి

చీరాల నుంచే అత్యధికంగా క్రాస్‌ఓటింగ్

- 20 వేల ఓట్లు క్రాసింగ్ చేసిన నియోజకవర్గ ఓటర్లు
- కాంగ్రెస్ అభ్యర్థి శీలంకు చీరాల నుంచి 19,407 ఓట్లు..

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల లోక్‌సభ స్థానానికి జరిగిన ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేసిన తెన్నేటి కృష్ణప్రసాద్‌కు చీరాల నుంచే అత్యధికంగా క్రాస్‌ఓటింగ్ జరిగింది. చీరాలలో త్రిముఖపోటీ జరగ్గా టిడిపి తరఫున పోటీ చేసిన మద్దులూరి మాలకొండయ్యకు 72,700 ఓట్లు రాగా బాపట్ల లోక్‌సభ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌కు చీరాలలో 92,781 ఓట్లు వచ్చాయి. అంటే 20 వేల మంది ఓటర్లు క్రాస్ ఓటింగ్ జరిపినట్లయింది. చీరాల నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీ చేసిన కరణం వెంకటేష్‌కు 51,716 ఓట్లు పోల్ కాగా, కాంగ్రెస్ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్‌కు 41,859 ఓట్లు వచ్చాయి. చీరాలలో వైసిపి లోక్‌సభ అభ్యర్థి నందిగం సురేష్‌కు 49,641 ఓట్లు మాత్రమే వచ్చాయి. చీరాలలో సాంప్రదాయంగా టిడిపికి ఓటు వేసేవారిలో కొందరు అసెంబ్లీ ఓటును వైసిపికి వెంకటేష్‌కు వేశారు. లోక్‌సభ ఓటు మాత్రం టిడిపికే వేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆమంచి కృష్ణమోహన్ తమ బాపట్ల లోక్‌సభ అభ్యర్థి జెడీ శీలంలో కలిసి ఎన్నికల ప్రచారంలో అక్కడక్కడా పాల్గొన్నప్పటికీ ఓటుకు నోటు పంచే విషయంలో తన ఒక్క ఓటుకే నగదు ఇస్తున్నట్లు తన అనుచరులతో చెప్పి తనకు ఓట్లు వేయించుకునే ప్రయత్నం చేశారు. వైసిపికి పడాల్సిన ఓట్లే ఆమంచికి అత్యధికంగా పడినట్లు భావిస్తున్నారు. ఓట్ల విషయంలో ఆమంచి తనదారి తాను చూసుకున్నా.. చీరాల అసెంబ్లీ పరిధిలో జెడీ శీలంకు గణనీయంగా 19,407 ఓట్లు పోలయ్యాయి. అంటే వైసిపి ఓటర్లలో నందిగం సురేష్‌కు ఓటు వెయ్యడం ఇష్టం లేని వారు శీలంకు ఓట్లు వేసినట్లు తెలుస్తోంది. జెడీ శీలంకు బాపట్లలో 6,701 ఓట్లు, వేమూరులో 2,434, రేపల్లెలో 3,788, పర్చూరులో 3,643, అద్దంకిలో 2,829, సంతనూతలపాడులో 2,871 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 1,586 మొత్తంగా 43,259 ఓట్లు బాపట్ల లోక్‌సభ పరిధిలో శీలంకు వచ్చాయి.

బాపట్ల లోక్‌సభ, అసెంబ్లీల్లో

టిడిపి అభ్యర్థులకు వచ్చిన ఓట్లు

నియోజకవర్గం	కృష్ణప్రసాద్‌కు వచ్చిన ఓట్లు	అసెంబ్లీ అభ్యర్థులకు వచ్చిన ఓట్లు
వేమూరు	95,610	94,922
రేపల్లే	1,07,485	1,11,129
బాపట్ల	83,904	90,623
పర్చూరు	1,08,579	1,10,575
అద్దంకి	1,14,583	1,16,418
చీరాల	92,781	72,700
సంతనూతలపాడు	1,03,815	1,05,757

దామచర్ల జనార్ధన్‌కు

నగరంలోనే అత్యధిక మెజార్టీ

- ఆదరించిన ఒంగోలు మండల ప్రజలు
- నమ్మకం ఉంచిన ఉద్యోగులు
- రెండోసారి అసెంబ్లీకి జనార్ధన్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దామచర్ల జనార్ధన్‌ను గజమాలతో సత్కరిస్తున్న టిడిపి నాయకులు, అభిమానులు

టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు గెలుపులో ఒంగోలు నగరం కీలకంగా మారింది. ఒంగోలు నగర ప్రజలు దామచర్లపై అభిమానం చూపటంతో 27,489 మెజార్టీ రావటం ఇందుకు నిదర్శనం. ఒంగోలు మండలం, ఒంగోలు రూరల్, కొత్తపట్నం మండలాలలో గతంలో కోల్పోయిన మెజార్టీని తిరిగి సాధించగలిగారు. పోలింగ్ విధులలో ఉద్యోగులు సైతం దామచర్ల జనార్ధనరావుపై నమ్మకం ఉంచి పోస్టల్ బ్యాలెట్ల రూపంలో ఓట్లు వేసి గెలిపించారు. దామచర్ల జనార్ధనరావు 34,029 ఓట్ల మెజార్టీతో బాలినేని శ్రీనివాస రెడ్డిపై ఘన విజయాన్ని అందుకొని రెండో సారి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టనున్నారు.

గత ఐదేళ్ళ వైసిపి పాలనలో అవినీతిపై దామచర్ల సమరశంఖం పూరించారు. ఎన్ని ఆటంకాలు, అవరోధాలు ఎదురైనా చలించకుండా అనుకున్న లక్ష్యం వైపు ముందుకు సాగి విజయం సాధించారు. 2019 ఎన్నికలలో ఓటమి చెందినా లెక్క చేయకుండా మళ్ళీ గెలుస్తాననే నమ్మకంతో దామచర్ల జనార్ధనరావు జనం సమస్యలపై దృష్టి సారించారు. ఎన్నికల మూడు నెలల ముందు జనం కోసం జనార్ధన్, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి ఒంగోలు నగరంలో విశేష స్పందన లభించింది.

అవినీతి, అక్రమాలపై పోరాటం

గత ఐదేళ్ల కాలంలో అధికార వైసిపి అవినీతి, అక్రమాలపై దామచర్ల జనార్ధనరావు అలుపెరుగని పోరాటం చేశారు. జనం కోసం జనార్ధన్, బాబు షశ్యూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఓ వైపు వైసిపి అవినీతి అక్రమాలపై ప్రజలలో చైతన్యం కలిగిస్తూ, మరో వైపు తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషి, కోట్లాది రూపాయలు వెచ్చించి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించగలిగారు. తద్వారా ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలిగారు. ఒంగోలు నగరంలో జరిగిన భూకబ్జాలు, నకిలీ స్టాంపుల కేసులలో నిందితులుగా ఉన్న అధికార వైసిపి నేతలను ఎందుకు అరెస్టు చేయలేదని సిట్ దర్యాప్తు విధానాన్ని ప్రశ్నించారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఆయన కుమారుడు ప్రణీత్‌రెడ్డి అవినీతి, అక్రమాలను పాత్రికేయుల సమావేశాలలో వెల్లడించారు. అదేవిధంగా ఎన్నికలలో తనదైన శైలిలో ప్రసంగాలు, టిడిపి సూపర్ సిక్స్ పథకాలు, నియోజకవర్గాన్ని ఏవిధంగా అభివృద్ధి చేస్తామో వివరించి ఎన్నికలలో విజయం సాధించారు. ఎన్నికలలో దామచర్ల కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొని ఆయన విజయంలో కీలక పాత్ర పోషించారు.

ఒంగోలులో 27,489 మెజార్టీ

నగరంలో దామచర్ల జనార్ధనరావుకి 27,489 మెజార్టీ లభించింది. గత టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధిని దృష్టిల్లో పెట్టుకొని 2024 ఎన్నికలలో ఒంగోలు నగర ప్రజలు దామచర్లకు పట్టం కట్టారు. దామచర్ల జనార్ధనరావుకి 85,126 ఓట్లు రాగా, బాలినేని శ్రీనివాసరెడ్డికి 57,637 వచ్చాయి. దామచర్లకు 27,489 ఓట్ల మెజార్టీ లభించింది. ఒంగోలు నగరంలోని శివారు ప్రాంతాలలోని ప్రజలు భారీస్థాయిలో ఓటింగ్‌లో పాల్గొని ఓటు వేయటం గమనార్హం. ఇందుకు టిడిపి క్యాడర్ చేసిన కృషి మరువలేనిది. కొత్తపట్నం మండలంలో 2898 ఓట్ల మెజార్టీ దక్కింది. దామచర్లకు 20,174 ఓట్లు రాగా, బాలినేనికి 17,276 ఓట్లు వచ్చాయి. ఒంగోలు రూరల్‌లో దామచర్లకు 10,608 ఓట్లు రాగా, బాలినేనికి 7,881 ఓట్లు రాగా దామచర్లకు 2727 ఓట్ల మెజార్టీ లభించింది.

నమ్మకం ఉంచిన ఉద్యోగులు

టిడిపి-జనసేన-బిజెపి కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధనరావుపై పోలింగ్ విధులలో ఉన్న ఉద్యోగులు నమ్మకం ఉంచారు. 912 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్లలో దామచర్లకు అనుకూలంగా ఓట్లు వేశారు. తద్వారా దామచర్ల జనార్ధనరావు విజయంలో పోలింగ్ విధులలో ఉన్న ఉద్యోగుల పాత్ర కూడా కీలకంగా మారింది.